ఆన్‌లైన్ ద్వారా ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల నియామకం





..వివరాలు 11లో

మనం

గోదావరి జిల్లాలు

గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 12



2 లో

సంతృప్తి చెందేలా సంక్షేమ ఫలాలు

దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు

8న తాళ్ళపూడిలో

జన్మభూమి

హాజరుకానున్న చంద్రబాబు

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



2 లో

హామీలను సమర్థవంతంగా నెరవేరుస్తున్న ప్రభుత్వం

కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ



..వివరాలు 11లో

జన్మభూమి గ్రామసభల నిర్వాహణలో

జిల్లాకు మొదటి స్థానం

వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్



..వివరాలు 11లో

పేదలకు పక్కా ఇళ్ళు

2 లో

ఎక్సైజ్ శాఖామంత్రి జవహర్



కార్యకర్తలు సమన్వయంతో

పనిచేయాలి

ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

కూనవరం/విఆర్.పురం, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప విలీన మండలాలో పర్యటించారు. అనంతరం కూనవరం మండలంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో టీడీపీ ముఖ్య కార్యకర్తల మిగతా 2లో..



కార్యకర్తలు సమన్వయంతో

పనిచేయాలి

...మొదటి పేజీ తరువాయి

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలవద్దకు తీసుకెళ్లాలని, ఆ పార్టీ కార్యకర్తలతో పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తలు ముఖ్య పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఏటపాక డివిజన్ (జాప్ యూనియన్), ఏజెన్సీ పాత్రికేయులు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇవ్వటం గురించి దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ఏరియాలో అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న పాత్రికేయులకు ఇంతవరకూ కనీసం ఎటువంటి ఆదరణ లేక ఇంటి స్థలాలు కూడా లేక దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు త్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి ఇస్తామని అన్న హామీ మేరకు, పోలవరం ముంపులో ఉన్న విలీన మండలాల్లోని పాత్రికేయులకు మైదాన ప్రాంతంలో త్రిబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఓ వినతి పత్రాన్ని అందించారు. దానికి వెంటనే స్పందించిన ఆయన వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, విలీన మండలాల ఇన్‌చార్జి కొమరం ఫణీశ్వరమ్మ, జిల్లా నాయకులు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఓఎస్డీ అంబురాజన్, డీఎస్పీ దిలీప్ కిరణ్, సిఐ, ఎస్సైలు, మాజీ ఎంపీ సోడె రమయ్య, మాజీ జడ్పీటీసీలు ముత్యాల రామారావు, అరవా రామారావు, జడ్పీటీసీలు యడవల్లి కన్యకాపరమేశ్వరి, ముత్యాల కుసుమాంభ, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

5వ విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమం

కాకినాడ, మనం బ్యూరో : 5వ విడత జన్మభూమి – మావూరు కార్యక్రమం తొలి రోజు జిల్లాలో 133 గ్రామపంచాయితీలు, 50 పట్టన వార్డులలో వెరసి మొత్తం 183 గ్రామసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ సభలలో నిర్వహించిన చర్చావేదికలు, అవగాహనా కార్యక్రమాలకు 28,857 మంది హాజరు కాగా, 3,560 మంది ఆటలు, రంగోలీ పోటీలలోను, 3,194 మంది సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లోను ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. సంక్షేమాల పంపిణీలో భాగంగా 1,165 రేషన్ కార్డులు, 2,133 మందికి ఉపకారవేతనాలు, 154 ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. చంద్రన్న భీమా పథకం ద్వారా 3 కోట్ల 13 కోట్ల క్లెయిమ్ పరిహారాలను పంపిణీ చేయగా, కార్మిక శాఖ ద్వారా 4,580 కుటుంబాలకు కోటి 22 లక్షలు ఉపకారవేతనాలు అందించామన్నారు. గ్రామ, వార్డు సభల సందర్భంగా నిర్వహించిన 183 ఆరోగ్య శిభిరాలలో 7,183 మంది హాజరయ్యారని, వీరిలో 7,049 మందికి మందులు పంపిణీ చేసి 19 మందిని ఎన్టిఆర్ ఆరోగ్య సేవ ద్వారా ప్రత్యేక సేవలు అందించేందుకు గుర్తించామన్నారు. 133 పశువైద్య శిభిరాలు నిర్వహించి 16,757 పశువులకు చికిత్సలు, 9,167 గొర్రెలకు, దూడలకు నట్టల మందు అందించామన్నారు. ఈ సభలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని 33 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారని తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు గ్రామ సభలకు హాజరుతో తొలి రోజు గ్రామ సభలు విజయవంతమయ్యాయని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

సంతృప్తి చెందేలా సంక్షేమ ఫలాలు

దేవాదాయ, ధర్మాదాయ, పైడికొండల మాణిక్యాలరావు



ఏలూరు మనం న్యూస్ బ్యూరో : ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. బుధవారం స్థానిక 6వ వార్డు దుర్గమ్మ గుడి, 8వ వార్డు నందిబొమ్మ సెంటర్లలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఆసరాగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అర్హతగల వారందరికీ రేషన్ కార్డులు ద్వారా బియ్యం, నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పెన్షన్లు అర్హతగల ప్రతీ ఒక్కరికీ మంజూరు చేస్తున్నామని, 8వ వార్డులో 8మందికి పింఛన్లను మంజూరు చేసామని ఇంకా అర్హతగల వారెవరైనా ఉంటే దరఖాస్తుచేసుకుంటే మార్చినెల నుండి పింఛన్లు వచ్చేలా చర్యలుతీసుకుంటామని చెప్పారు. చంద్రన్న బీమా పథకం పేద కార్మికుల కుటుంబాలకు వరంలాంటిదని కేవలం 15 రూపాయలు చెల్లించిన కుటుంబ యమాని ఆకస్మాత్తుగా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల బీమా కల్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారి కుటుంబం లో పిల్లలకు వారి అర్హతను బట్టి 1200 రూపాయలు స్కాలర్‌షిప్‌లు అందించి వారి విద్యకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవడం జరుతుం దన్నారు. చంద్రన్న బీమా అసంఘటిత కార్మికుల కుటుంబాలకు ధీమా కలిగిస్తున్న దన్నారు. పట్టణంలో వివిధ కార్పొరేషన్‌ల ద్వారా పేద యువకులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సబ్సిడీతో కూడిన ఋణాలు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. పట్టణములోని అన్నీవార్డుల్లో అర్హతగల ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు, పింఛన్లకు దరఖాస్తుచేసుకోవాలని, వాటిని పరిశీలించి మంజూరు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. రానున్న కాలంలోపట్టణాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చైర్మన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ వైదేహి, 8వ వార్డు కౌన్సిలర్ యంవివి. సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బి. వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్, సిఐ మూర్తి మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఈతకోట తాతాజీ, ఏఎంసీ చైర్మన్ పాతూరి రామప్రసాద్ చౌదరి, బిజెపి నాయకులు కర్రి ప్రభాకర బాలాజీ, యెగ్గిన నాగబాబు, పోతుల అన్నవరం, కంచుమర్తి నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ కమిషనరు బ్రహ్మజీ, కౌన్సిలర్ కొల్లిర మావతి, కోటరాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి – మా ఊరు పరిష్కారవేదిక

జిల్లాలో నిర్వహిస్తున్న జన్మభూమి – మాఊరు కార్యక్రమం ప్రజాసమస్యల పరిష్కార వేదికగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. బుధవారం తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా పరిశుభ్రవాతావరణం నెలకొనేలా స్వచ్ఛభారత్ నిర్వహించి చర్యలు చేపట్టేందుకు ప్రజలను భాగస్వాములను చేయడం జరిగిందన్నారు.

మాధవరంలో శిక్షణాశిబిరం

రిటైర్డు ఆర్మీ ప్రాంతంగా గుర్తింపు పొందిన మాధవరం గ్రామంలో రక్షణశాఖలో ఉద్యోగావకాశాలు పొందాలనుకునే ఉత్సాహవంతులైన యువకులకు మాధవరం గ్రామంలో శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగిందని మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. చంద్రన్నబీమా నిరుపేదలకు ఒక వరంలాంటిదన్నారు. ఉపాధిహామి పథకం అమల్లోకేంద్రం రాష్ట్రానికి 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ప్రతీ కుటుంబం నెలకు 10 వేల ఆదాయం తగ్గకుండా ప్రతీ ఉపాధి హామికూలీ పొందేలా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. దేశభద్రత, సంరక్షణ కొరకు సైనికులుగా పంపిస్తున్న మాధవరం గ్రామం ఋణం తీర్చుకోలేనిదని ఈ గ్రామాభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. తొలుత వీర్నాల వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీధినాటిక కార్యక్రమాన్ని మంత్రి తిలకించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవులూరి పరిమళ, యండివో ఆంజనేయశర్మ, బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ పోతుల అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

8న తాళ్ళపూడిలో జన్మభూమి

రానున్న చంద్రబాబు



తాళ్ళపూడి, మనం న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాళ్ళపూడి మండలంలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 8న రానుండటంతో హెలీప్యాడ్, స్టేజి, యితర ఏర్పాట్లు చేసేందుకు స్థల పరిశీలనకై జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ తాళ్ళపూడి విచ్చేసారు. ఎక్సైజ్ శాఖా మంత్రి కె ఎస్ జవహర్‌తో పాటు ఆయన తాళ్ళపూడిలో అనువైన ప్రాంతాలను గుర్తించేందుకు పర్యటించారు. బుధవారం ఉదయం తాళ్ళపూడి వచ్చిన కలెక్టర్ గోదావరి గట్టు దారి సమీపంలో సెంట్‌ఆగస్టిన్ స్కూల్ సమీపంలో గల వినాయక గార్డెన్స్‌కు చెందిన లేఅవుట్ స్థలాన్ని ముఖ్యమంత్రి హాజరయ్యే స్థలంగా గుర్తించారు. దాదాపు 10 వేల మంది వరకు హాజరవుతారన్న అంచనాలున్నాయని నియోజకవర్గ టిడిపి నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి తెలిపారు. కలెక్టర్, మంత్రి ఆలోచన మేరకు మూడు చోట్ల పార్కింగ్ ప్లేసులు కూడా గుర్తించారు. అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల స్థలం, పంచాయతీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, వేగేశ్వరపురంలో కళాశాల ప్లేగ్రౌండ్‌లను వినియోగించుకోవాలని ఆలోచన చేసారు. ముఖ్యమంత్రి పాల్గొనేందుకు పెద్ద స్టేజి, వివిధ వ్యవసాయ, పశు, మత్స్య, వెలుగు తదితర శాఖలకు సంబంధించిన 20 స్టాల్సు ఏర్పాటుకు, హెలిపాడ్ ఆగేందుకు స్థలాలను పరిశీలించారు. టిడిపికి చెందిన కొవ్వూరు, తాళ్ళపూడి, చాగల్లు మండలాల ప్రజలందరూ పాల్గొన్నాలని జొన్నల గడ్డ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్‌పి రవిప్రకాష్, డిఎస్‌పి వెంకటేశ్వరరావు, ఆర్‌డిఓ వై సత్యనారాయణ, అడిషినల్ జాయింట్ కలెక్టర్, షరీఫ్, స్పెషల్ బ్రాంచి డిఎస్‌పి ఎం శ్రీనివాసరావు, ఇంటెలిజెన్స్ డిఎస్‌పి విజయపాల్, టిడిపి నాయకులు, జొన్నలగడ్డ నామనపరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

- **ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు**

నరసాపురం, మనం న్యూస్ : ప్రజారోగ్యానికి తెదాపా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక 6 వ వార్డు గంటలమ్మ గుడి వద్ద నిర్వహించిన 4,6 వ వార్డుల జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదప్రజలకు పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 1038 వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందిస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ లో అమలుకాని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిని రూ. 3.96 కోట్లతో అభివద్ధి చేసామని ఆయన అన్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న సంచార చికిత్స, ఎన్టీఆర్ బేబీ కిట్స్, ఎన్టీఆర్ ఆరోగ్య రక్ష నిరు పేదల ఆరోగ్యానికి అనేక సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఇంట వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలని దీనికి ప్రజలు తమవంతు సహకారం అందించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ రూపకల్పనకు కషి చెయ్యాలని అన్నారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించారు.




లయన్స్ ఎలైట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కాకినాడ, జనవరి 3,మనం న్యూస్: లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలకు క్లబ్ ఫౌండర్ ముంజులూరి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. స్థానిక చల్లా ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ ఫ్యామిలీ గెట్‌టుగేదర్ సమావేశంలో సభ్యుల సహకారంతో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులకు సైకిళ్ళను, సర్వెంట్ మేడ్‌కు బీరువా అందజేసారు. క్లబ్ అధ్యక్షులు అజ్జరపు మల్లిఖార్జునరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి ప్రత్యేక అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ లయన్స్ ఎలైట్ సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. వాడకుండా ఉండి పోయిన ఖరీదైన సైకిళ్ళను విద్యార్థులకు పంపిణీ చేసిన తీరు స్ఫూర్తిదాయకమని అన్నారు. మనకు నిరుపయోగంగా వున్న వస్తువులు ఇతరులకు ఉపయోగం ఉంటే వాటిని జాగ్రత్తగా అందజేసే


విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేస్తున్న దృశ్యం

వినూత్న సేవా కార్యక్రమాన్ని లయన్స్ ఎలైట్ శ్రీకారం చుట్టడం సేవా సంస్థ లకు మార్గద ర్శకంగా వుందన్నారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో కుటుంబ సభ్యులందరిని భాగస్వామ్యం చేయడంద్వారా సేవా కార్యక్రమాలపట్ల అవగాహణ చేసుకోవడం వీలుటుందని చెప్పారు. సభ్యులందరి గృహాలలో అనేక గృహేపకరణాలు, వస్త్రాలు, వాహనాలు, వినియోగించనియెడల వాటిని అవసరమైనవారికి అందజేయడానికి లయన్స్ఎలైట్ ప్రత్యేకప్రోజెక్టును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందుకూరి చంద్రమౌళీశర్మ, మాండలిక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్, సీతారామ, రవి కుమార్, శ్రీరామరాజు, నండూరి సుబ్బారావు, వెంకటరామారావు, శివకుమార్, శ్రీనివాస్, ఫణీంద్ర, కటకం శ్రీనివాస్, మూర్తి, డా. చంద్రగుప్తతో పాటు యానం, కాకినాడ, పరిశరప్రాంతాలలోవున్న లయన్స్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ నృత్య ప్రదర్శనను నిర్వహించిన స్థానిక రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న ఉమ అన్నమాచార్య గీతాలపై చేసిన నృత్యం సభికులను ఆకట్టుకుంది. అదేవిధంగా శ్రీలక్ష్మి స్రాశ్య, వాణీకిషోర్‌లు దశావతారాల నృత్యప్రదర్శనలు అద్భుతంగా చేసారు.

ప్రవచన సమయం మార్పు

కాకినాడ, జనవరి 3, మనం న్యూస్: స్థానిక జగన్నాథపురంలో వేంచేసివున్న శ్రీ సీతారామస్వామి, శ్రీ పార్థసారధి స్వామివారి దేవస్థానం (విష్ణాలయం)లో ఈనెల 11 వరకు జరుగుతున్న ప్రవచనాలు సమయం భక్తుల విజ్ఞప్తిమేరకు ప్రతీరోజు 6గం॥లకు 7.30 గం॥ వరకు న్యాయవేదాంత శిరోమణి శ్రీ సులేభావి నరసింహాచార్యులు శ్రీమత్ భాగవతంపై ప్రసంగిస్తారు.

అవినాష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

- చెస్ నందు శ్రీనివాసా విద్యార్థి ప్రతిభ



కాత్రేనికోన, మనంన్యూస్ : చెయ్యేరు నందు గల శ్రీనివాసా ఇంజనీరింగ్ కళాశాల డిప్లమో విద్యార్థి వివిఎస్ఎస్.అవినాష్ కాకినాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ చెస్ ఛాంపియన్ షిప్ నందు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 8 పాయింట్లకు గాను 6 రేటింగ్ పాయింట్లు సాధించి 15వ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా రాయ్ చెస్ అకాడమీవారు విజేతగా నిలిచిన వివిఎస్ఎస్.అవినాష్‌కు ప్రసంసా పత్రము, నగదు బహుమతిని అందచేసారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డివిఎస్ఎస్ఎస్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ మానవ మేధస్సులో వికశించే క్రీడగా గుర్తింపు పొందిన చెస్ విభాగం నందు అద్వితీయ ప్రదర్శన చేస్తున్న అవినాష్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, పాలకవర్గ సభ్యులు రమేష్‌రాజు, సందీప్‌లు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరక్టర్ షేక్ సరావల్లీ ఆలీ, డిప్లమో విభాగాధిపతి జానకీరామయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యవేధిక ఆధ్వర్యంలో ఘనంగా వేడుక

తణుకు మనం న్యూస్: స్వరమత సామాజిక ఐక్యవేధిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జీవోస్ కాలనీలో మంగళవారం రాత్రి క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 7వ వార్డు కౌనిల్సర్ పెరవలి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కుల, మతలాలకు అతీతంగా వేడుకలు జరుపుకోవడం ఆనందాయకంగా ఉందన్నారు. అన్ని మతాల గ్రంథాలు మానవులు ఏవిధంగా జీవించాలో, ఏమి చేయకూడదో నేర్పిస్తున్నాయన్నారు. అనంతరం పాస్టర్ ఖండవల్లి బ్లెస్సింగ్ రాజు, పాస్టర్ పి.జాన్ సైమన్ వాక్యోపదేశం చేస్తూ ఏసుక్రీస్తు ప్రపంచానికి నిజమైన ప్రేమను చూపించారన్నారు. శత్రువును సైతం ప్రేమించాలని ఉద్బోదించారన్నారు. పాపుల రక్షణార్థం ఈ భూలోకంలో జన్మించారని పేర్కొన్నారు. ఈ సంర్భంగా ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి వచ్చిన ఖండవల్లి కళాణి రీమా షారోన్, గంజా మధు ఆలపించిన క్రిస్మస్ పాటలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సామాజిక ఐక్యవేధిక నాయకులు కర్రి శ్రీనివాస్‌రెడ్డి, టివి రాజశేఖర్, టేకి సత్యనారాయణ, కాలనీ వాసులు ఖండవల్లి వజ్రామణి, కే.నెల్సన్, డి.అభిషేక్, డి.వి.రామకృష్ణ, వై.సుబ్రహ్మణ్యం, టివిఎస్ షోరూం మేనేజర్ రామచంద్రరావు, సతీష్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తణుకు మనం న్యూస్: సంక్రాంతి నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులు మీరి కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తణుకు సిఐ కేపే స్వామి హెచ్చరించారు. మంగళవారం తణుకు సర్కిల్ పరిధిలో కోడి పందేల నిర్వహకులతో నేరుగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందేల వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. వీటి స్థానంలో సాంప్రదాయకమైన ఆటలు, పోటీలు నిర్వహించాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందేలు, గుండాట, జూదం వంటివి ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంటన తణుకు రూరల్ ఎస్సై సిహెచ్ వి రమేష్, కానిస్టేబుల్ ఏసుబాబు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.


నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ స్వామి, ఎస్సై రమేష్

మోసాల ప్రభుత్వాన్ని గద్దె దించండి

ఆకివీడు, మనం న్యూస్: అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన మోసాల ప్రభుత్వాన్ని గద్దెదించాలని వైఎస్ఆర్‌సిపి ఉండి నియోజకవర్గ సమన్వయ కర్త పివిఎల్ నరసింహరాజు అన్నారు. బుధవారం కుప్పనపూడి గ్రామంలో గడపగడపకు వైఎస్ఆర్ పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ జెండాను ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అమలుకాని మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యేలు అంతా మోసగాళ్ళు, దగాకోరులేని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చిన నిధులు తమ జేబుల్లో వేసుకుంటున్నారని అన్నారు. ఒక పోలవరం లేదు, ఒక అమరావతి లేదు. అంతా తెలుగు తమ్ముళ్ళు చెక్కేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఉండి ఎమ్మెల్యే సైతం ఏలూరు సమీపంలో 400 ఎకరాలు వ్రాయించుకున్నారన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి సరియైన రహదారి లేదని అన్నారు. ప్రజలకు మంచి చేయాలని సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చిన తనను గెలిపించడం ద్వారా జగన్‌ను సిఎం చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతామని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు నంద్యాల సీతారామయ్య, నంద్యాల సుశీల, షేక్ హుస్సేన్, కేశిరెడ్డి మురళి, గుండా సుందరరామినాయుడు, పుష్పాల పండు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

తణుకు మనం న్యూస్: బిఎస్‌పి ఆధ్వర్యం లో స్థానిక పెద్ద వంతెన వద్ద సావిత్రిబాయిపూలే విగ్రహం వద్ద 186వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముందుగా బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పొట్ల సురేష్ సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్‌పూలే అని మహిళలకు చదువు నేర్పించే దాని కోసం జ్యోతిరావ్‌పూలే తన భార్య సావిత్రిబాయ్‌పేలేకి విద్య నేర్పించి తద్వారా మహిళ చదువుకు పునాధి వేశారని పేర్కొన్నారు. సావిత్రిబాయ్‌పూలే జయంతిని టీచర్స్ డేగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు యలమించిలి బాలు, జి.మధు, బి.విక్టర్‌బాబు, బిఎస్‌పి కార్యకర్తలు, బిసి నాయకులు కౌరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

నేషనల్ పార్క్‌లో అటవీ శాఖ చెక్ పోస్టు నిర్వహణ

వి.ఆర్.పురం, మనం న్యూస్ : అభయారణ్యంలో చెక్‌పోస్టు నిర్వహణ ప్రారంభించినట్లు వైల్డ్‌లైఫ్ అధికారి భిక్షం తెలిపారు అటవీశాఖ వణ్యప్రాణి విభాగం వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాపికొండల పర్యాటానికి వందలాది వాహనాలు నిత్యం వెళ్లుతూ ఉంటాయి అసలు అభయర్యణంలోకి ఎటువాంటి వాహణాలకు అనుమతి ఉండదు. కాని పర్యాటక ప్రాంతం కావడంతో ఆ గ్రామానికి వెళ్ళాలంటే అభయారణ్యం నిబ్బందనలు ప్రకారం కాస్త రుసుము కట్టవలసి ఉంది. ఆ రుసుము కూడా ఆ ప్రాతంలో నివసిస్తున్న వివిధ గ్రామాల ద్వారా ఏర్పడిన ఇ.డి.సి కమిటి వారే వసూలు చేస్తారు దీనితో ఆ ప్రాంతంలో ఉన్న ఉన్న గ్రామాలకు చెందిన ఇ.డి.సి కమిటి వాహానాలు ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వంకు చెల్లిస్తూ తమ కమిటీ నిబ్బందనలు ప్రకారం ఆ నిర్వహణ చేస్తారు. దీనితో కమిటి తమ అవసరాలను చూసుకుంటూ వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తారు. పాపికొండల అభయారణ్య ప్రాంతంలో చెక్‌పోస్టు నిర్వహణ చేస్తున్నట్లు తెలుస్తుంది. నిత్యం వందలాది వాహానాలు రావడంతో ఈ చెక్‌పోస్టుకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. కానీ వాహానదారులకు ఆ వాహానాలు బట్టి రశీదులు ఇచ్చి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. పెద్ద వాహనంకి (బస్) 100 రూ. కారు 50 రూ. టూవీలర్ 10రూ లెక్కన వసూలు చేస్తున్నట్లు చెక్ పోస్టు బోర్డు పై ఉన్నాయి. దీనితో పర్యాటకులు ప్రయానించే వాహన దారులకు అదనపు భారం పడుతుందని వాహనదారులు అంటున్నారు ఏదిఏమైన అదనపు భారం అనేది తప్పదని తెలుస్తుంది.

ఘనంగా సావిత్రీబాయ్ పూలే జయంతి



తాళ్ళపూడి మనం న్యూస్ : భారతదేశం లోని మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయ్ పూలే 188 వ జయంతిని శ్రీవిజేత హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. సావిత్రీ బాయ్ పూలే చిత్రపటానికి విద్యార్థులు మరియు కరెస్పాన్డెంట్ విజయలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా పూలే దంపతులు భారత జాతికి చేసిన సేవలను ఆమె విద్యార్థులకు తెలిపారు. జ్యోతిరావు పూలే ప్రొద్బలం తో సవిత్రీబాయ్ పూలే ఏ విధంగా సమాజంలో ఆదరణకు నోచుకోని మహిళలను చైతన్య పరచి వారికి విద్య నేర్పి సమాజంలో తలెత్తుకునేలా చేసినది తెలియచేసారు. సామాజిక ద కృథం తో సమాజ ఉన్నతికి పాటుపడిన మనోన్నత వ్యక్తులు పూలే దంపతులని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కోనసీమ ఇన్విటేషనల్ బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు

అమలాపురం, మనం న్యూస్ : 22వ కోనసీమ ఇన్విటేషనల్ బీచ్ బాడీ బిల్డింగ్ 2018 పోటీలను మొట్టమొదటిసారిగా అసోసియేషన్, సముద్ర బీచర్ రిసార్ట్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ దినోత్సవం సందర్భంగా 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతాయని కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 6 విభాగాలలో 55,60,65,70,75, పోటీలలు జరుగుతాయని, ఈ పోటీల్లో మిస్టర్ కోనసీమ విజేత, రన్నరప్ , బెస్ట్ ఎక్స్‌పోజర్లకు నగదు బహుమతి అందజేయనున్నట్లు ఆయన వివరించారు.

'గుడా'కు మాస్టర్ ప్లాన్..

- ఆన్‌లైన్‌లోనే అనుమతులు
- గుడా జోనల్ కార్యాలయం ప్రారంభించిన చైర్మన్ గన్నికృష్ణ



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గుడా చైర్మన్

రాజమహేంద్రవరం, జనవరి 3, మనం ప్రతినిధి: గోదావరి అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ (గుడా) కి మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి కసరత్తు చేస్తున్నట్లు గుడా చైర్మన్ గన్ని కష్ణ చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి, కాకినాడ కార్పొరేషన్లకు మాస్టర్ ప్లాన్ ఉండగా, వీటిని ఆధారం చేసుకుని మొత్తం గుడా పరిధికి మాస్టర్ ప్లాన్ తీసుకురానున్నట్లు రానున్నట్లు తెలిపారు. గుడా కార్యాలయం కాకినాడలో ఉండగా, జోనల్ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. దీంతో క్వారీ లింగరాజు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాలుపైన గుడా జోనల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడాతో పాటు కర్నూలులో కుడా నెల్లూరులో నుడా, హిందూపురం , అనంతపురం కలిపి హుడా ఏర్పాటుచేసినప్పటికీ ముందుగా బోర్డు వేసింది మాత్రం గుడాకేనని, అలాగే జోనల్ కార్యాలయం రాజమండ్రిలో ఏర్పాటుచేయడానికి కూడా సీఎం చంద్రబాబు అంగీకరించి ఉత్తర్వులు ఇచ్చేలా చేసారన్నారు. గుడా పరిధిలో కాకినాడ, రాజమండ్రి కార్పొరేషన్లలో పాటు పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం మున్సిపాల్టీలు, గొల్లప్రోలు నగర పంచాయితీ, అలాగే 26మండలాలలోని 290 గ్రామ పంచాయతీలు కలిపి, మొత్తం 2వేల 184చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని ఆయన వివరించారు. బోర్డు ఏర్పాటు కాకముందే కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాస్టర్ ప్లాన్ గురించి తీర్మానం చేసారని తెలిపారు. బోర్డు నియామకం అయ్యాక తన అధ్యక్షతన జరిగిన గుడా తొలిసమావేశంలోనే రాజమండ్రిలో జోనల్ కార్యాలయం కోసం తీర్మానం చేసినట్లు ఆయన చెప్పారు. గుడా పరిధిలోని ప్రాంతాలకు ప్లాన్లు తయారుచేయడానికి 216మంది ఆర్కిటెక్ట్స్, స్ట్రక్చరల్ ఇంజనీర్లు, లైసెన్స్ ఇంజనీర్లు,సర్వేయర్ల లైసెన్సులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దీనివలన 20లక్షల 37వేల 500రూపాయలు ఫీజుల రూపంలో సమకూరిందని ఆయన చెప్పారు. నగరంలో వెయ్యి చదరపు మీటర్ల లోపు వాటికి నిర్మాణాలకు అనుమతులు కార్పొరేషన్లు ఇస్తాయని, గ్రామాల్లో 300చదరపు మీటర్ల లోపు వాటికి ఆయా పంచాయతీలు అనుమతులు ఇస్తాయని,నగరాల్లో వెయ్యి మీటర్లు,గ్రామాల్లో 300 చదరపు మీటర్ల దాటితే వాటికి గుడా అనుమతి ఇస్తుందని అయితే ఈ మొత్తం అనుమతులన్నీ ఆన్ లైన్ ద్వారానే అవుతాయని, ఎక్కడా తేడా ఉండదని గన్ని క ష్ణ వివరించారు. గ్రామాల్లో 33 చదరపు మీటర్ల లోపు స్థలాలకు 1228దరఖాస్తులు రాగా, అందులో 962వాటికి అనుమతులు ఇచ్చారని దీనివలన రూ.4కోట్ల 10లక్షలు ఫీజు వస్తే, అందులో డవలప్ మెంట్ చార్జీల కింద గుడాకి 65లక్షల 97వేల రూపాయలు వచ్చాయని తెలిపారు. కాగా 300 చదరపు మీటర్లు పైబడిన స్థలాలకు అనుమతులకు గుడాకు 35 దరఖాస్తులు గుడా కార్యాలయానికి రాగా, అందులో 11అనుమతులు ఇచ్చినట్లు 24పరిశీలనలో ఉన్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలకు కూడా అనుమతులు గుడాయే ఇస్తుందని ఆయన చెబుతూ, పరిశ్రమల స్థాపనకు ఆన్ లైన్ లో 14దరఖాస్తులు రాగా,13 అనుమతి పొందాయని, ఒకటి తిరస్కరింప బడిందని ఆయన తెలిపారు. మొత్తం అన్ని రకాల ఫీజులు కలిపి గుడాకు ఒక కోటి 39లక్షల రూపాయలు వచ్చినట్లు ఆయన వివరించారు. ఇక 2007కి ముందు అనధికార లే అవుట్లకు సంబంధించి క్రమబద్దీకరణ ప్రక్రియ గతంలో చేసారని , ఒకవేళ అప్పుడు క్రమబద్దీకరించుకోని పక్షంలో చేసేదేమీ లేదని గన్ని క ష్ణ చెబుతూ అలాంటి అనధికార లే అవుట్లను కొని మోసపోవద్దని సూచించారు. అయితే అనధికార లే అవుట్లకు కూడా అనుమతులు ఇచ్చి, న్యాయం చేయాలని ఇందుకు మార్గదర్శక సూత్రాలు జారీచేయాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో భవన క్రమబద్దీకరణ ప్రవేశ పెట్టాలని కోరినట్లు ఆయన చెప్పారు. పార్కుల అభివ ద్ధి కూడా గుడా చేపట్టవచ్చని ఆయన చెప్పారు. గుడా మాస్టర్ ప్లాన్ కి ఏడాది సమయం పట్టవచ్చని సెక్రటరీ సాయిబాబా చెప్పారు. శాటిలైట్ ఇమేజ్ తీసుకుని, కాకినాడ,రాజమండ్రి మాస్టర్ ప్లాన్ లను అనుసంధానిస్తూ గుడా పరిధి అంతటా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారని ఆయన చెప్పారు. ఎప్రోచ్ రోడ్లు, ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జిలు,నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి రోడ్లు ఇలా అన్నింటినీ క్రోడీకరించి ఎక్కడెక్కడ ఏమేమి ఉండాలో ప్రతిపాదిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో గుడా సభ్యులు రవికుమార్(పిఠాపురం), నాని(పెద్దాపురం), గట్టి సత్యనారాయణ (కాకినాడ),సెక్రటరీ సాయి బాబా, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ప్లానింగ్ ఆఫీసర్ సంజయ్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్లుశాంతి లత, సత్యమూర్తి, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హత వుంటే ఒకే రేషన్ కార్డుపై రెండు పింఛన్లు

ఆకివీడు, మనం న్యూస్: అర్హత వుంటే ఒకే రేషన్‌కార్డుపై ఇకపై రెండు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా వుందని ఉండి ఎమ్మెల్యే కలువపూడి శివ అన్నారు. బుధవారం గుమ్ములూరు, అప్పారావుపేట గ్రామాలలో జన్మభూమి-మా వూరు కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. గతంలో ఒక రేషన్‌కార్డు ఒక పించన్ మాత్రమే ఇచ్చేవారన్నారు. అయితే దీనిపై పలువురు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రేషన్‌కార్డుపై అర్హత వుంటే వృద్ధాప్య పించన్, వికలాంగుల పించన్లు ఇచ్చేందుకు సిద్దమన్నారు. సర్పంచ్ కోపల్లెసాయిబాబా దంపతులు సొంత నిధులతో గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదములు ఎమ్మెల్యే శివ తెలిపారు. అనంతరం సామూహిత సీమంతాలు, అన్నప్రసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కోపల్లె రత్నమాణిక్యం, ఎంపిపి చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, ఎన్ రామారావు, మన్నె లలితాదేవి, సుంకర సుబ్రహ్మణ్యం, తోట ఏడుకొండలు, కట్టా నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి,



ఎంపిడిఓ ఎన్ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషు, కార్యదర్శి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సావిత్రీబాయి జయంతి



తాళ్ళపూడి మనం న్యూస్ : తాళ్ళపూడి మండలం పోచవరం పంచాయతీ కార్యాలయంలో బుధవారం 5 వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం మండల స్పెషల్ ఆఫీసర్ గౌసియా బేగం అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు ,రేషన్ కార్డులు పంపిణీచేశారు. కార్యక్రమంలో భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయుని సావిత్రీ భాయి పూలే జయంతిని నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాల ను వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యా యులు డి.దుర్గారావు సావిత్రీబాయి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి జొన్నకూటి కెంపురత్నం, గ్రామ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి జయంతి వేడుకలు

య. కొత్తపల్లి, మనం న్యూస్ : య. కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో దాస్య విముక్తి జ్ఞానయోగం కలిసిన 'విముక్తి జ్ఞానం' సావిత్రిబాయి పూలే స్త్రీలకు వివక్ష నుంచి దళితులకు అంటరానితనం నుండి వితంతువు లకు దురాచారం సంకెళ్ళు నుంచి విముక్తి కావాలి. విముక్తి. చదువు నుంచి వస్తోంది అని చెప్పి. వివక్షకు గురవుతున్న వర్గాలకు విద్యను నేర్పించి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఖ్యాతికెక్కిన క్రాంతిజ్యోతి మన సావిత్రిబాయి పూలే జయంతి నేడు ఎప్పుడూ సూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అడుగు జాడలలో నడిచి సమాజ చైతన్య సూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మధు, ఓలేటి రాయబాస్కర రావు, తూతిక విశ్వనాథం, అత్తిలి క ష?. తలారి త్రిమూర్తులు. పమ్మిన సీతారాం పాల్గొన్నారు.

ప్రజల తప్పిదాలపై వెలుగెత్తిన జన్మభూమి

శంఖవరం,మనం న్యూస్: శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీ రాజా వత్సవాయ రాణి బుచ్చి సీతయమ్మ ధర్మ సత్రం, వజ్రకూటం గ్రామంలోని శ్రీ సీతారామాలయం ఆవరణాలలోను బుధవారం ఐదవ విడత జన్మభూమిమా ఊరు గ్రామ సభలను సర్పంచ్‌లు దువ్వాడ సాల్మన్‌రాజు, కీర్తి శుభాష్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రకూటంలోని గ్రామ సభలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏపీ ఫైబర్ నెట్ టీవీ ప్రసారంలో చంద్రబాబు ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. ఈ సందేశంలో ఆయన పలు అంశాలను స్పృశించారు. ఈ అంశాల ను ప్రజలు ఆసక్తిగా విన్నారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పొందేందుకు ప్రజలు తరచుగా చేస్తున్న ఉద్దేశ పూర్వకంగా తప్పులను గమనించి వాటిని గ్రామ సభలలో వెల్లడి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈ రెండు చోట్ల ఎంపీడీవో ఎమ్.శ్రీను మాట్లాడుతూ వాటిని ఉటంకించారు. ఆధార్ నెంబర్ ను ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఆధారంగా తీసుకోవడంతో లబ్ధిదారులు ఆధార్ కార్డులలో తమ పుట్టిన తేదిలను మార్పు చేసుకొని వయసులను



రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పెంచి వృద్ధాప్య పింఛనులను పొందారని, ఇకపై ఆవిధంగా పింఛన్‌లను ప్రభుత్వం ఇవ్వదని ఆయన స్పష్టం చేసారు. ప్రజా సాధికార సర్వేలో రేషన్ కారులో పేర్కొన్న వివరాలను బట్టే పింఛనులు ఇస్తామన్నారు. 65 సంవత్సరాలు పైబడ్డ వారికి పింఛనులు ఇస్తామన్నారు. ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒకరికే పింఛను ఇస్తామన్నారు. అది కూడా 2014లో నిర్వహించిన ప్రజా సాధికార సర్వే వివరాలను పొందు పర్చుకున్నవానికి మాత్రమే అందుతాయన్నారు. ఇప్పటికీ కూడా ఆ సర్వేలో నమోదు చేసుకోని వారు తక్షణం నమోదు చేసుకోవాలని ఆయన చూచించారు. తహసీల్దార్ ఎమ్.సుజాత మాట్లాడుతూ రేషన్ కార్డులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి మొదట గుర్తింపు నెంబరులు వచ్చినంత మాత్రాన వారందరికీ రేషన్ కార్డులు మంజూరైనట్టు కాదని స్పష్టం చేసారు. కొందరు పిల్లలు తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లోనుంచి తమ పేర్లను తొలగించు కోకుండా దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అటువంటి 165 మంది దరఖాస్తుదారుల అభ్యర్ధనను ఆన్‌లైన్ విధానం తిరస్కరించిందని వెల్లడించారు. ప్రస్తుతం మండలానికి 83 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. అందులో భాగంగా కత్తిపూడి గ్రామానికి మంజూరైన 30 రేషన్ కార్డులలో ఎంపీడీవో, తహసీల్దారులు పంపిణీ చేసారు. ఈ రెండు చోట్ల విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాల్లో బీసీ, ఓసీ కార్పొరేషన్, ఈడీ జ్యోతి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన వన శాఖ సహాయక సంచాలకులు గోపి కుమార్ ఆయా శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

మనం ఏలూరు సిటీ : మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 151 ప్రకారం జీతాలు పెంచి 2016 ఆగష్టు నుండి ఏరియర్స్‌తో సహా అందజేయాలని కోరుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సమస్యతలో కూడిన వినతిపత్రాన్ని బి సోమయ్య, బట్టు శ్రీనివాసరావుల బృందం కార్యాలయంలో అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నగరపాలక సంస్థలో దాదాపు 170 మంది పర్మినెంట్ సిబ్బంది పనిచేస్తున్నారని వీరికి 1993 నుండి 2009 వరకు దఫదఫాలుగా పెరిగిన డిఎ



ఎరియర్స్ ఒక్కొక్కరికి రూ. 5 వేల నుండి 30వేల వరకు రావాల్సి ఉందని మొత్తం సుమారు 30 లక్షలు రావాలని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బందికి రావాల్సిన 30 లక్షల గత 25 సంవత్సరాలుగా చెల్లించకపోవడం అన్యాయమన్నారు. జిపిఎఫ్ ఖాతాలను తెరవాలని పిలుపునిచ్చారు. పర్మినెంట్ సిబ్బందికి 2009లో ట్రెజరీ జీతాలు ప్రారంభమైనప్పటి నుండి జిపిఎస్ కటింగ్‌లు చేస్తున్నారని ఈ మేరకు కార్మికుల లక్షలాదిరూపాయలు ఎవరెవరికి ఎంత సొమ్ము ఉందో ఖాతాలు లేవని లెక్కాపత్రాలు లేవని, ఇటీవల వేలాదిరూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ్యవిభాగం వారికి జిపిఎఫ్ ఖాతాలు తెరవాల్సి ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టు మున్సిపల్ కార్మికులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలుచేసారు.

సిసి రోడ్లుకు శంకుస్థాపన

మనం ఏలూరు సిటీ : మండలంలోని ఏపూరు గ్రామంలోని బిసి కాలనీలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత డ్రైనేజీ, మరో రూ. 30 లక్షలతో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన జరిపారు. భూపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుడ్డు నాగేశ్వరరావు, టిడిపి అధ్యక్షుడు జాస్తి బసవరావు, కూరపాటి రవిప్రకాష్, ఎంపిటిసి దొడ్డి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు హాజరయ్యారు.

స్వర్ణాంధ్ర విద్యార్థుల ప్రతిభ

నరసాపురం, మనం న్యూస్ : విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు సరఫరా సంస్థ ఇటీవల వైఎన్ కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో స్వర్ణాంధ్ర విద్యార్థుల విశేష ప్రతిభ కనబరిచి బహుమతులను కైవసం చేసుకున్నారు. స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకు చెందిన నవ్యపద్మిని, మైఖేల్, దుర్గా భుజంగరావు, మౌనికలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు సాధించగా స్వర్ణాంధ్ర ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి చైతన్య ప్రోత్సాహక బహుమతిని గెలుచుకున్నారు. వీరిని డా. సత్రశాల రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ కీర్తకుమార్, కె వి స్వామి, డైరెక్టర్ ఎ శ్రీహరి ప్రిన్సిపాల్స్ డా. ఎం శ్రీనివాస్ కుమార్, డా. టి మధు తదితరులు అభినందించారు.

ఘనంగా సావిత్రీభాయి పూలే జయంతి

కాత్రేనికోన, మనంన్యూస్ : భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయిపూలే 187వ జన్మదినోత్సవమునుకాత్రేనికోన మండల యస్.టి.యు. శాఖ ఆధ్వర్యంలో జెడ్.పి.హెచ్. స్కూల్ కందికుప్పనందు బుధవారం ఘనంగా నిర్వహిం చారు.



కందికుప్పనందు సావిత్రీభాయిపూలే జయంతి నిర్వహిస్తున్న యస్.టి.యు. బృందం.

యస్.టి.యు. మండల శాఖ అధ్యక్షులు విళ్ళ సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం అయిన యస్.టి.యు. సభ్యులు సావిత్రీభాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విళ్ళ సుధాకర్ మాట్లాడుతూ సావిత్రీభాయిపూలే రచయిత్రి, సంఘ సంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మొదటిసారిగా మహిళా పాఠశాలను స్థాపించారని కొనియాడారు. జెడ్.పి.హెచ్.యస్. కందికుప్ప హెచ్.యం. అమ్మాజీ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలు, నిమ్న జాతుల అభివృద్ధికి ఎనలేని సేవ చేశారని ఆమె అన్నారు. బాల్య వివాహాలను అరికట్టి మరియు వితంతు వివాహాలు జరిపించుటకు ఎంతో కృషి చేసేవారని కొనియాడారు. తెలుగు పండిట్ బాలాజీ పూలేపై సొంతంగా వ్రాసిన రచనను చదివి వినిపించారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ యస్.టి.యు. మండల శాఖ తరుపున పెన్నులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.వి.యస్. వర్మ, బి.ఎ. స్వామి, డి.వి.వి. యస్.యస్. మూర్తి, చిన్నారావు, రాములు, ఏ.యస్. ప్రభాకరరావు, ఏడుకొండలు, రవికిరణ్, సతీష్, మణికంత, శివరామకృష్ణ, నరసింహమూర్తి మహిళా ఉపాధ్యాయులు జె. అనంతలక్ష్మి, వి.రాజరాజేశ్వరి, వి.యల్. రోహిణి, సూర్యకుమారి, రాజేశ్వరి, లోవకుమారి, నాగకుమారి, దుర్గాభవాని, దేవిశ్రీ, శిరీష, ద్రౌపది, నిర్మ, దుర్గాభవాని, వెంకటమణి తదితరులు పాల్గొన్నారు.

392 మందికి ఉచిత నేత్ర పరీక్షలు




మనం ఏలూరు సిటీ : స్థానిక సూర్యగ్రూప్స్ అధినేత చామర్తి కృష్ణారావు సౌజన్యంతో బుధవారం అగ్రహారంలోని సీతారామ భర్తియ కళ్యాణమండపం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 392 మందికి నేత్ర వైద్యులు కంటిపరీక్షలు నిర్వహించి నేత్రాల పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. 26 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసారు. రాజమండ్రి పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల వారు అత్యాధునిక కంప్యూటర్‌పై నేత్ర పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చామర్తి దిలీప్, లయన్ మానేపల్లి రామారావు, తదితర సిబ్బంది తగు సేవలు అందించారు.

ఆభయాజంనేయ స్వామి సేవలో చింతమనేని

పెదపాడు మనం న్యూస్ : ప్రభుత్వ విప్ దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం ఆరు గంటలకు మండలంలోని అప్పనవీడు గ్రామంలో ఉన్న ఆభయాంజనేయ స్వామి దేవాయలానికి విచ్చేశారు. ఆలయ ఛైర్మన్ పావులూరి రామారావు పాలకవర్గ సభ్యులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దేవాలయం వద్ద చింతమనేనికి ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు మారేపల్లి సీతారామాంజనేయులు, చింతనేనికే ప్రత్యేక పూజలు గావించి వేదపండితులతో ఆశీర్వదించారు. అనంతరం చింతమనేని మాట్లాడుతూ నూతన సంవత్సరం లాగానే వచ్చేసంక్రాంతి తదితర పండుగలతో పాటుగా పండుగ రోజులలాగానే ప్రజలు నిత్యం సుఖసంతోషాలతో ఉండాలని ఉద్బోధించారు. అనంతరం సొంత గ్రామమైన దుగ్గిరాలో కారులో పయనమైయ్యారు.

16 మందిని కరచిన పిచ్చికుక్క



శంఖవరం,మనం న్యూస్ : మండలకేంద్రమైన శంఖవరం లోని వైష్ణమాన్యం కాలనీలో బుధవారం ఒ పిచ్చుకుక్క స్వయరవిహారం చేసింది. కనిపించిన వారిని కనిపించినట్టే ఎక్కడికక్కడే ఇష్టారుసారంగా కరచింది.గాది కృష్ణ, పి.అశోక్, అనపర్తిబాలు తదితర 16 మందిని కుక్క కరచింది.దింతో వీరంతా తీవ్ర గాయాల పాలయ్యారు.వీరికి స్థానికంగా ప్రాథమిక వైద్యం చేయించారు. ఎట్టకేలకు గ్రామస్తులు తరిమి తరిమి వెంటాడి ఆ పిచ్చికుక్కను చంపేసారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు

ఉండ్రాజవరం, మనం న్యూస్ : సంక్రాంతి ముసుగులో కోడిపందాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని తణుకు సిఐ కె అప్పలస్వామి హెచ్చరించారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో, కోడిపందాలు నిర్వహించే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట, గుండాట వంటివి నిర్వహించరాదు అని అన్నారు. పందాలు, బరులు తయారుచేసినా పందాలు నిర్వహించినా చట్టరీత్యా నేరమన్నారు. పందాలు, జూదం కారణంగా అనేకమంది ఆర్థికంగా నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. తహసిల్దార్ ఇ జాన్‌రాజు మాట్లాడుతూ కోడిపందాలు అడ్డుకట్టకు పోలీసులకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగాధరరావు, విఆర్ఓ ఎన్ నరసయ్య పాల్గొన్నారు.

పేదలకు పక్కా ఇళ్ళు

ఎక్సైజ్ శాఖామంత్రి కె.ఎస్.జవహర్



ఏలూరు మనం న్యూస్ బ్యూరో : రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికీ ఇల్లు అందించాలనే ఉద్ధేశ్యంతో 13 లక్షళ ఇళ్లు 19వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి కె.ఎస్.జవహర్ చెప్పారు. బుధవారం కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో మాజీ మంత్రి, చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాతతో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్. జవహర్ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి 2020 నాటికి శాశ్వత ఇళ్లు నిర్మించాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వంయొక్క ప్రధాన ధ్యేయమన్నారు. రాజకీయలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి పధకాలు అందజేస్తున్నామన్నారు. ఈరోజు ప్రజల ముందుకు ఎంతో ధైర్యంగా వస్తున్నాలను అమలుచేయడమే కాకుండా మరిన్ని సంక్షేమ అభివృద్ధి పధకాలు అందజేస్తామన్నారు. ఈరోజు ప్రజల ముందుకు ఎంతో ధైర్యంగా వస్తున్నామంటే దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాసమస్యలను పరిష్కారం చేస్తూ ముందుకు వెళ్లడమేనన్నారు. ఎన్నికల వాగ్ధానాలను అమలుచేయడమే కాకుండా మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. బిసిలకు, కాపులకు, బ్రాహ్మణులకు కార్పోరేషన్‌లు పెట్టి నిధులు అందిస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య సౌకర్యాలను సామాన్య ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం చేరువ చేసిందన్నారు. ప్రజలకు సేవచేయడమే తెలుగుదేశం ప్రభుత్వం యొక్క నిరంతర ధ్యేయమని మాజీ మంత్రి పీతల సుజాత చెప్పారు. గత జన్మభూమిలో వచ్చిన వినతులను అన్నింటినీ పరిష్కరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే ఈజన్మభూమిలో వచ్చిన వినతులను అన్నింటినీ పరిష్కరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే ఈజన్మభూమి కార్యక్రమంలో తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పధకాలు తృప్తి నివ్వాలనే ధ్యేయంతో పనిచేస్తున్నామన్నారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞను రాష్ట్ర మంత్రి కెఎస్. జవహర్, రాష్ట్ర మాజీ మంత్రి పీతల సుజాతలు పంపిణీ చేసారు. రైతు రథం క్రింద రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసారు. తొలుత భారతరత్న డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిపాటి సుబ్బలక్ష్మీ, సర్పంచ్‌లు, అమృతరావు, దివ్యభారతి, మండల జేబి ప్రత్యేకాధికారి, డిఎస్‌ఓ రామకృష్ణ, యంపిడివో మనోజ్, యంఆర్‌ఓ నరసింహరాజు స్థానిక తెలుగు దేశం పార్టీనాయకులు మద్దికోటి నాగేశ్వరరావు, రామకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 10 కోట్ల రూపాయలతో ఆట స్థలాలు : జిల్లాలో 319 పాఠశాలల్లో ఆటస్థలాలును 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్. జవహర్ చెప్పారు. కామవరపుకోట మండలం ఆడమిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం రూ.2.96 లక్షలతో నిర్మించిన ఆటస్థల ప్రాంగణాన్ని రాష్ట్ర మంత్రి కె.స్.జవహర్, మాజీ మంత్రి పీతల సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడాంశాలలో శిక్షణ అందించాలనే ఉద్ధేశ్యంతో ఆయా పాఠశాలల్లో అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి వాటిని ఆటస్థల ప్రాంగణాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇందుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిధులను అనుసంధానంచేసుకుని పనులు చేయడం జరుగుతున్నదన్నారు. ఒకప్రక్క విద్యార్థులకు క్రీడలుపట్ల ఆసక్తి పెంచేందుకు ఈక్రీడాప్రాంగణాలు దోహపడతాయని మరోప్రక్క ఆపాఠశాలకు చెందిన ఖాళీస్థలాలను ఇతరులు ఆక్రమించకుండా ఉండేందుకు ఆఆస్కరం ఉంటుందని ఆయన చెప్పారు. ఇంకా జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఆటస్థల ప్రాంగణాలను పూర్తి చేయవలసి ఉందని ఈవిషయంలో సంబంధిత గ్రామసర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్థులు చొరవ తీసుకోవా లని ఈ సందర్భంగా జవహర్ కోరారు. జిల్లాలో పలు పాఠశాలల్లో చేపట్టిన ఆటస్థల ప్రాంగణాలనే కాక సభావేదికలను కూడా నిర్మించడం జరుగుతున్నదన్నారు. ఇదే సమయంలో ఎన్ఆర్ఐల సహకారంతో డిజిటల్ తరగతిగదులు నిర్మించడం జరుగుతున్నదని ఇందులో అయ్యే ఖర్చులో 60 వేల రూపాయలను స్థానిక దాతలు, పూర్వ విద్యార్థుల ద్వారా సేకరించి పూర్తి చేయవలసి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం అబివృద్ధి పరుస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లేని ఎన్నో మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరుగుతున్నదన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యుత్తు మంచినీరు, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలతోపాటు క్రీడా ప్రాంగణాలను కూడా ప్రభుత్వం అభివృద్ధి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరుగుతున్నదన్నారు. గతంలో ఏప్రభుత్వం కూడా విద్యారంగానికి ఇన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరిచింది లేదన్నారు. తొలుత జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్, కబాడి, వాలీబాల్ కోర్టులను రాష్ట్ర మంత్రి కె.ఎస్.జవహర్, మాజీమంత్రి పీతల సుజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమాజీ మంత్రి పీతల సుజాత, ఎంపిపి మద్దిపాటి సుబ్బలక్ష్మీ, సర్పంచ్‌లు, అమృతరావు, దివ్యభారతి, మండల జేబి ప్రత్యేకాధికారి, డిఎఫ్‌ఓ రామకృష్ణ ఎంపిడివో మనోజ్ యంఆర్‌ఓ నరసింహరాజు, స్థానిక తెలుగు దేశం పార్టీనాయకులు మద్దికోటి నాగేశ్వరరావు, రామకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీస్త్రీలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు : గర్భిణీస్త్రీలో రక్తహీనత లేకుండా ముందుజాగ్రత్త చర్యలుతీసుకోవాలని అప్పుడేఆరోగ్య వంతమైన శిశువు జన్మించడానికి వీలు కలుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి కె.ఎస్. జవహర్ అంగన్‌వాడీ అధికారులనుఆదేశించారు.



కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం శీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీస్త్రీలో రక్తహీనత స్పష్టంగా కనిపిస్తున్నదని ఆమెకు పోషకవిలువలతోకూడిన ఆహార పదార్థాలను అందించి తల్లిబిడ్డ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అవసరమైతే అదనపు ఆహారాన్ని కూడా సమకూర్చాలని జవహర్ సూచించారు. సమాజంలో పేదవర్గాలు పోషకాహార లోపంవలన అనేక రుగ్మతలకు గురి అవుతున్నారని ఇటువంటి స్థితిలో ప్రభుత్వం గర్భిణీస్త్రీలకోసం ప్రత్యేక పోషకాహారాన్ని అందిస్తున్నదని వాటిని సక్రమంగా గర్భిణీస్త్రీలు తీసుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యక్ష శ్రద్ధవహించాలని అప్పుడే కాన్పుసమయంలో రక్తహీనత ఇబ్బంది ఉండబోదని కె.ఎస్.జవహర్ చెప్పారు. శీమంతం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అందులో ఉన్న పదిమంది మహిళల్లో ఒక మహిళ బలహీనంగా ఉండడాన్ని చూసిన జవహర్ ఆమె కళ్లల్లో రక్తం కనిపించడం లేదని తక్షణమే రక్తహీనత నివారణకు శ్రద్ధవహించాలని ఐసిడిఎస్ అధికారిని జవహర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యురాలు మాజీ మంత్రి పీతల సుజాత, సర్పంచ్ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఇంటింటికి మంచినీటి కుళాయి

మనం ఏలూరు సిటీ : ఏలూరు నగరంలో ఫిబ్రవరి నాటికి ఇంటింటికీ మంచినీటి కుళాయిలను మంజూరు చేస్తామని ఏలూరు శాసనసభ్యులు బడేటి కోటరామారావు (బుజ్జి) చెప్పారు. బుధవారం స్థానిక 38వ డివిజన్‌లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నగర ప్రజలకు పరిశుద్ధ రక్షితనీటిని అందించడంతోపాటు ప్రతీ ఇంటికీ అమృత పథకం క్రింద మంచినీటి కుళాయిలు ఏర్పాటు ప్రక్రియను ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఏలూరు నియోజకవర్గంలో పేదలకు ఇళ్లు నిర్మించే బాధ్యతను ప్రభుత్వమ తీసుకుందన్నారు.

చంద్రన్న భీమాతో భరోసా : పేదకుంటుంబాల్లో కుటుంబ యజమాని దురదృష్టవశాత్తు మరణిస్తే ఆకుంటుంబం చిన్నాభిన్నం కాకుండా ఉండాలనే ఉద్ధేశ్యంతో మట్టిఖర్చులు క్రింద 5 వేలు, తదుపరి మరో 25 వేలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అదే భీమా పొందిన వ్యక్తి దురదృష్టవశాత్తు ప్రమాదం వలన మరణిస్తే ఐదు లక్షల అందించడం జరుగుతుందని, అదే సహజమరణం అయితే రెండు లక్షలు సహాయం అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు, నియోజకవర్గ ప్రత్యేకాదికారి , సంక్షేమ శాఖ కార్యదర్శి బి.ఉదయక్షి రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, నగరపాలకసంస్థ విప్ గూడవల్లి శ్రీనివాసు, ఎఎంసి చైర్మన్ పూజారి నిరంజన్, జన్మభూమి ప్రత్యేకాధికారి కరుణకుమారి, కమిషనరు మోహనరావు, తెలుగుదేశం నాయకులు ముప్పాల జగదీష్‌బాబు, దాసరి ఆంజనేయులు, పలువురు కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు. తొలుత షేక్ జాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే బడేటి కోట రామారావు (బుజ్జి) ప్రారంభించారు.



జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి. చంద్రన్న భీమా పరిహారం అందిస్తున్న దృశ్యం.

యువతకు ఉపాధి : ప్రభుత్వంపై ఆధారపడకుండా దళిత కుటుంబంలో జన్మించిన వాని స్వశక్తితో ఫ్లెక్సీ ప్రింటింగ్ ఏర్పాటు చేసుకోవడం యువతకు ఆదర్శవంతంగా నిలుస్తాడని ఏలూరు ఎమ్మెల్యే బడేటి కోటరామారావు (బుజ్జి) చెప్పారు. ఏలూరు లంకపేటలో బుధవారం 15 లక్షల రూపాయల వ్యయంతో నాని కింగ్స్ ఫ్లెక్సీ ప్రింటరు యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుత యువతకు ఉపాధి సౌకర్యాలుకలిగించడానికి 135 రకాల వృత్తుల్లో శిక్షణ అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు చెప్పారు. యువత ఉన్నత చదువులు చదువుకోవడంతో పాటు జీవితంలో ఎలా స్థిరపడాలో ముందు చూపుతో వ్యవహరించాలని ఆయన కోరారు.

ప్రజలకు మెరుగైన వైద్యం : రాష్ట్రంలో మెరుగైన వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి చెప్పారు. స్థానిక లంకల పేటలో బుధవారం సెయింట్‌జాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే డేటి బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిం ాఎవైద్యసేవ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, తదితర కార్యక్రమాలను అమలుచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 104, 108 వాహనాలసర్వీసులను కూడా విస్తృతపరిచిందన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు సెయింట్ జాన్స్ వంటి సంస్థలు కూడా ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీ యమ న్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయరు షేక్ నూర్జహాన్ పెదబాబు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, డిప్యూటి మేయరు నాయుడు పోతురాజు, నగరపాలకసంస్త కోఆప్షన్ మెంబ రు యస్‌యంఆర్. పెదబాబు, నగరపాల కసంస్థ విప్ గూడ వల్లి శ్రీనివాసులు, కార్పోరేటర్ నిర్మ లాకుమారి, దళితనాయకులు పెరికే వరప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ, మనం బ్యూరో: అధికారులందర్ని ప్రజలవద్దకు తీసుకెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చేయడమే జన్మభూమి - మాఊరు కార్యక్రమమని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కాకినాడ 9వ డివిజన్ గొడారిగుంట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత కార్యాలయాలకు వెళ్లి వారి సమస్యలు చెప్పకొనడానికి సమయం, ధనం వ్యయం అవుతాయని ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులను ఈ కార్యక్రమం ద్వారా పంపి వారి సమస్యలు అడిగి తెలుసుకొని సత్వర పరిష్కారాని ఈ సభలు నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే 4 విడతలు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసిందని, ఎవరికైతే సమస్యలు ఉన్నాయో తెలియజేస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. లైట్లు వెలగకుంటే సంబంధిత అధికారులకు తెలియజేస్తే వెలింగించడానికి సంబంధిత శాఖ బాధ్యత తీసుకొంటుందని అదే జన్మభూమి గొప్పతనమని, మీ వద్దకు వచ్చి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించడాన్కి జన్మభూమి - మాఊరు కార్యక్రమం పండుగ వంటిదని, ఆ విధంగా పనిచేసి చూపిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందరూ ఆరోగ్యం, ఆనందంగా ఉండాలని ఎన్టీఆర్ వైద్య సేవలతో పాటు 108 రకాల మందులు ఉచితంగా అందజేస్తుందని, గుండెకిడ్ని వంటి జబ్బులకు రెండున్నర లక్షల వరకు సహాయం అందజేస్తుంద న్నారు.వైద్యశాఖ వారు ఈ కార్యక్రమంలో పాలొ న్నారని వారికి వైద్యపరంగా సమస్యలు తెలియజేయవచ్చన్నారు. అన్న మాట ప్రకారం పింఛన్ వెయ్యి రూపాయలకు పెంచామని రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. ఇళ్లులేని వారు ఈ డివిజన్‌లో 79 మంది దరఖాస్తు చేసారని ఇంకా ఎవరైనా ఇళ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే చెప్పారు. పార్టీవేరైనా ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి పనిచేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రన్న బీమా ద్వారా ప్రజలకు భరోసా ఇచ్చిందన్నారు. వచ్చే జన్మభూమి నాటికి ఈ డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్గా తయారు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ సుంకరపావని మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలు పరిష్కారాన్కి కృషి చేస్తామని వారు సమస్యలు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్ల ఏ సమస్య అయిన తెలియజేయాలని సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కరిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు జన్మభూమి కార్యక్రమంనకు హాజరవుతున్నారని వారికి తెలియజేసి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. ఇళ్లు లేనివారు ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ శాఖ వారు అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తారన్నారు. ఒకసారి ఇళ్లు మంజూరు చేసిన వారికి తిరిగి చేయరని, అంతా ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.శివపార్వతి మాట్లాడుతూ నగరంలో బహిరంగ మల విసర్జన నిర్మూలనకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించడం జరిగిందన్నారు. ఎల్‌ఈడీ వీధి లైట్లు వేసామని ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనుల్లో భారం 10రిజర్వాయర్లు నిర్మించామని, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, సంక్రాంతి కానుక కిట్లు బీమాపాలసీలు, రేషన్ కార్డులు, పింఛన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ కంపర రమేష్, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







అసమ్మతికి ఆజ్యం పోసిన బాబు

పర్యటనతోనియోజకవర్గంలో రాజుకున్న నిప్పు



జంగారెడ్డిగూడెం (మనం న్యూస్: చింతలపూడి నియోజకవర్గం టీడీపీ లో ఈ మధ్యనే చల్లారిన అసమ్మతి రగడ కు ఎంపీ మాగంటి బాబు మరోమారు ఆద్యం పోశారు. దీంతో కార్యకర్తలు మధ్య సద్దుమణిగిన వర్గ విభేదాలు మంగళవారం బాబు పర్యటనతో రచ్చకెక్కింది. చింతలపూడి నియోజకవర్గంలో ఏలూరు ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్యే పీతల సుజాత మధ్య ఆధిపత్య పోరు తీవ్రరూపం దాల్చింది. చింతలపూడి ఏఎంసీ(అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ) ఛైర్మన్ నియామకంపై తలెత్తిన వివాదం సద్దుమనుగుతుంది అనగా..స్థానిక ఎమ్మెల్యే పీతల సుజాత కు కనీసం సమాచారం ఇవ్వకుండా జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి, కామవరపుకోట రామన్నపాలెం, రావికంపాడు మండలాల్లో ఎంపీ మాగంటి బాబు తన వర్గం తో గ్రామ సభలు నిర్వహించడంతో పార్టీ వర్గాల మధ్య మరోమారు అగాధాన్ని పెంచింది. దీనిపై ఎంపీ వైఖరిని నిరసిస్తూ ఇంచార్జ్ మంత్రికి ఫిర్యాదు అందింది. స్థానిక ఎమ్మెల్యే లేకుండా గ్రామ సభలలో మాగంటి పాల్గొనడంతో కామవరపుకోట ఎంపిపి మద్దిపాటి సుబ్బలక్ష్మి గైర్హాజరయ్యారు. ఇదిలా ఉంటే బుధవారం కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో జరిగిన జన్మ భూమి కార్యక్రమంలో మంత్రి జవహర్, ఎమ్మెల్యే పీతల సుజాత పాల్గొనగా జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు గైర్హాజరయ్యారు. మరోవైపు దళిత ఎమ్మెల్యే కాబట్టి ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారని పీతల సుజాత వర్గం వాపోతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో మొదటినుండి అదే పరిస్థితి నెలకొందని,ప్రస్తుతం నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి పనులు చేసిన ఆఖరికి వారు చెప్పిందే చేయాలని లేకుంటే ఎమ్మెల్యే ను టార్గెట్ చేస్తున్నారని ఎమ్మెల్యే వర్గాల వాదన. గతంలో ఎమ్మెల్యే తమను పట్టించుకోవడం లేదన్న సాకుతో కామవరపుకోట,చింతలపూడి జెడ్పీటీసీలు గంటా సుధీర్‌బాబు, కామవరపుకోట మండలాలకు చెందిన 17 మంది ఎంపీటీసీలు బెదిరింపు రాజీనామాలకు సిద్ధపడ్డారని చింతలపూడి నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పీతల ఆధిపత్యానికి గండికొట్టాలనే లక్ష్యంతో ఎంపీ మాగంటి బాబు తన వ్యూహాన్ని అమలు చేస్తున్నారని పీతల వర్గం ఆరోపిస్తుంది. అయితే తమకు అంత అవసరం లేదని, బాబు కు ఢిల్లీ పర్యటన మిస్ కావడంతో నియోజకవర్గం లో పర్యటించారని,ఎంపీ తన పరిధిలో పర్యటించే అవకాశం ఉందని ఎంపీ వర్గం ఆరోపిస్తుంది.

పర్యవేక్షణ లోపం...నాణ్యతకు తిలోదకాలు

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పనులలో పారదర్శకతకు తూట్లు

పగుళ్ళు తీస్తున్న సిసి రోడ్లు..కప్పి పుచ్చేందుకు తారుతో ఠాకాలు

దేవీపట్నం, మనం న్యూస్ : అభివృద్ధి పనులలో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం లబ్ధిదారులైన గిరిజనులకు శాపంగా మారుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన మెట్టగూడెం, మూలమెట్ట గిరిజనులకు మండలంలోని పోతవరం, చిన్నారిగండి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు నాణ్యతాలోపాలు చోటుచేసుకున్నాయి.గిరిజనాభివృద్ధి సంస్థ ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపించిందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. సుమారు రూ.కోటి.48లక్షలువ్యయంతో చేపట్టిన పనులలో కాంట్రాక్టర్ నాసిరకం ఇసుక, సిమ్మెంట్, మెటల్‌ను వాడారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.సిమ్మెంట్ రోడ్లు నిర్మించి ఏడాది పూర్తి కాకుండా ఇంకా నిర్వాసితులు పునరావాస కాలనీలకు చేరకుండానే రోడ్లు నిలువుగా పగుళ్ళు ఇచ్చాయి. అయితే ఆ పగుళ్ళను కప్పిపుచ్చేందుకు కాంట్రాక్టర్ కూలీలతో తారును పూసి ఠాకాలు వేయటం లబ్దిదారులను ఆందోళనకు గురిచేస్తుంది. నిర్మాణాల తొలి దశలోనే నాణ్యతపై గిరిజనులు ఆందోళన వ్యక్తం చేయగా పట్టించుకోలేదు. అయితే ఇదే విషయంను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయిందని లబ్దిదారులు వాపోతున్నారు. పోలవరం పునరావాస కాలనీలో అధికారులలో పారదర్శకత లోపించటంతో పాటు నాసిరకం మెటీరియల్‌ను వాడటం వలన అనతికాలంలోనే పగుళ్ళు ఇస్తున్నాయి. డ్రైనేజీల నిర్మాణాలలో డ్రైన్ గోడలకు సిమ్మెంట్ పూతలను పూర్తిస్థాయిలో పూయకపోవటంతో మెటల్ బయటకు వచ్చి పగుళ్ళుఇస్తున్నాయి. కనీసం వాటిని సిమ్మెంట్‌తో తర్వాత పూతపూయకపోవటంతో డ్రైనులు అతి తక్కువకాలంలో శిధిలావస్థకు చేరే అవకాశాలున్నాయని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కువటంతో నిధులు మామూళ్ళు రూపంలో చేతులు మారాయనే ఆరోపణలు గిరిజనులలో ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనిపై సంబందిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.







దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలు

దేవీపట్నం, మనం న్యూస్ : ప్రతి మహిళా పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను అందిపుచ్చుకొని జీవితాలలో వెలుగులు నింపుకోవాలని రంపచోడవరం ఐటిడిఏ పిఓ దినేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని శరభవరం గ్రామంలో జరిగిన ఐదవ విడత జన్మభూమి,మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ కొమరం అమ్మాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత పిఓ ప్రసంగిస్తూ ముఖ్యంగా వెలుగు విభాగం ద్వారా డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు రుణాలు అందజేయటం జరుగుతుందన్నారు.ఇందుకు క్యాష్ అండ్ క్రెడిట్ రుణాలు కూడా పొందేందుకు అవకాశా లున్నాయ న్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా సాధికార మిత్రలు పనిచేస్తూ నెలకు రూ10వేలు ఒక్కో కుటుంబం పొందేలా కీలక భూమికా పోషిస్తా రన్నారు. ప్రజల ముందుకు ప్రభుత్వం నినాదంతో ప్రతి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ చర్యలు తీసుకోవటం జరుగుతుంద న్నారు. సమస్యలు పరిష్కారం కావటం లేదనే ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు.మహి ళల్లో రక్తహీనతకు పిహెచ్‌సిల ద్వారా వైద్యసేవలను విస్తృతం చేయటం జరుగుతుందన్నారు. ఏజన్సీలో ప్రజారోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామ న్నారు. అనంతరం గొందూరు పునరావాస కాలనీ సందర్శనకు తరలి వెళ్ళారు. ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసులు జన్మభూమి కార్యక్రమంను కొనసాగించారు. వివిధ శాఖల సంక్షేమ, అభివృద్ధి పనుల పురోగతిని సమావేశంలో విన్పించారు. ఎటువంటి హడావుడీ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జన్మభూమి కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో గ్రామస్థులు ఉప్పయ్యపాలెం, గరగలంపాలెం లమధ్య రోడ్డును నిర్మించాలని విన్నవించారు. దీన్ని అర్జీ ద్వారా అధికారులు స్వీకరించారు. గత 4వ విడత జన్మభూమిలో వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారంలో తీసుకున్న చర్యలను అధికారులు సమావేశంలో వివరించారు. మంగళవారం ఇందుకూరు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాభస నేపధ్యంలో ప్రజల ఎదుట ఉత్పన్నమయ్యే పలు అంశాలపై సమావేశంనకు ముందస్తు సమాచారంతో రావటంతో తొందరపాటు కన్పించలేదు.అనంతరం మధ్యాహ్నం దేవారం గ్రామంలో సర్పంచ్ కలుం భాగ్యలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి ,మాఊరు కార్యక్రమం జరిగింది.దేవారం జన్మభూమి కార్యక్రమంలో మునినగుంట ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ప్రజలను, అధికారులను ఆకట్టుకుంది. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వివిధ శాఖల పురోగతిని వివరించటం ద్వారా ప్రశాంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ ఝాన్సీలక్ష్మీబాయి, ఎమ్ఇఓ జి.వీర భద్రరావు, గృహనిర్మాశాఖ ఏఇ సత్తిబాబు, ఏపిఎమ్ వెలుగు శ్యాంబాబు, వ్యవసాయాధికారి ప్రవీన్‌కుమార్, ఎంపిపి పిండా జయలక్ష్మి, జెడ్పిటీసి మట్టా రాణి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మాగాపు బాబూరావు,టిడిపి నాయకులు ముండ్రు మధుసూధనరావు, తైలం గంగాధర్, మడకం శ్రీనివాసరావు, జొన్నల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





వారంలోగా పెండింగ్ ప్యాకేజీ పరిహారం అందిస్తాం

ఐటిడిఏ పిఓ దినేష్ కుమార్

దేవీపట్నం, మనం న్యూస్ : మండలంలోని పి.గొందూరు, నాగళ్ళపల్లి గ్రామాల నిర్వాసిత గిరిజనులకు పెండింగ్‌లో ఉన్న వివిధ ప్యాకేజీల పరిహారాలను వారం రోజుల్లో అందించేందుకు చర్యలు చేపడతామని రంపచోడవరం ఐటిడిఏ పిఓ దినేష్‌కుమార్ అన్నారు. బుధవారం పి.గొందూరు, నాగళ్ళపల్లి పునరావాస కాలనీలను ఆయన సందర్శించారు. నిర్వాసితులతో సమావేశమైన ఆయన నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని కొత్త చట్టం ప్రకారమే పరిహారం అందిస్తున్నామని, అదనపు ప్యాకేజీ కూడా అందించేందుకు చర్యలుసుకుంటున్నా మన్నారు .నేలకోట,అం గుళూరు,పరగసనిపాడు, నాగళ్లపల్లి,పి.గొందూరు,డి.రావిలంక,తదితర 7గ్రా మాలకు పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీ పరిహారాలన్నీ అందిసా ్తమన్నారు. పునరావాస కాలనీలో ఇంటింటికి కుళాయి,మరుగుదొడ్లు, డ్రైనులు, సిసి రోడ్లు త్వరలో పూర్తవుతాయని, మౌలిక సదుపా యాలు కల్పించగానే నిర్వాసితులు పునరావాస కాలనీలకు తరలివెళ్ళాలని కోరారు. పునరావాస ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపున్యాభివృద్ధి శిక్షణ ఇప్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. అంతేకాక ట్రైకార్ రుణాలు ద్వారా చిరు వ్యాపారాలు, వెహికల్స్ సమకూర్చుకొని లబ్ది పొందాలని సూచించారు. నాగళ్లపల్లి, డి.రావిలంక గ్రామాల్లో ముంపుకు గురి కానీ ప్రాజెక్టు తర్వాత దాటి వెళ్ళి వ్యవసాయం చేయలేని సుమారు 185 ఎకరాలకు నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌ఆర్ అధికారి,రెవెన్యూ సిబ్బంది,అయా గ్రామాల పెద్దలు ఉన్నారు.



జన్మభూమి - మా ఊరు

ఉంఁడ్రాజవరం, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం చివటం, వడ్లూరు గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్‌లు అధ్యక్షనలో నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో సమస్యలతో మారు మ్రోగింది. అనంతరం జడ్‌పిటిసి కె సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలు ప్రతి ఒక్కరు వినియోగించు అభివృద్ధి చెందాలని ఆమేరకు 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ప్రజలంతా ప్రభుత్వ పధకాలను ఉపయోగించుకుంటే పేద ప్రజలకు చాలా సమస్యలు తీరుతామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అన్నారు. గ్రామస్తుల నుండి పెద్ద మొత్తంలో అర్జీలు స్వీకరించారు. వడ్లూరు గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సాదాసీదాగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు పించన్లు అందించారు. మండలంలో అన్నశాఖల నండి అధికారులు ప్రజల నుండి అనేక వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రత్యేకాధికారి హెచ్ అరుణ్‌కుమార్ ఎంపిపి సర్వేశ్వరరావు మండల ప్రత్యేకాధికారి ఎమ్ రామారావు, ఎంపిడిఓ బి వీరాస్వామి, సింహాద్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు రోటోవేటర్లు పంపిణీ

జీలుగుమిల్లి, మనం న్యూస్: 5వ విడత జన్మభూమి సందర్భంగా మండల వ్యవసాయాధికారులు రోటోవేటర్లను రైతులకు అందచేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిని కె.పార్వతి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే రోటోవేటర్లను సబ్సిడీ పై అందిస్తున్నామని. దాని ఖరీదు రూ.1,02,000 లు కాగా ప్రభుత్వం దానిలో రూ.52,000 లను సబ్సిడీని భరిస్తుందని మిగతా సొమ్ము ను రైతు డి.డి తీసినట్లయితే వారికి ఈ 36 బ్లేడ్ లు కలిగిన రోటోవేటర్ ను అందచేస్తామని దానిలో భాగం గానే ములగలంపల్లి, రౌతుగూడెం గ్రామాలకు చెందిన నల్లపు ఓంకారరావు,ఎగ్గేపల్లి సూర్యనాయణలకు జన్మభూమి కార్యక్రమంలో మా శాఖ ద్వారా వాటిని సబ్సిడీ పై అందచేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేఖాధికారి సాజా నాయక్ ,మండల టిడిపి అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం,తహశీల్దార్ ఎం.రాజశేఖరరావు,ఈఓ పిఆర్డీ కొండలరావు,ఎఈఓ పసుపులేటి బాలాజీ, మిరియాల శేషమ్మ, పాటేశ్వరి,బేతి దుర్గారా వు,రైతులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మభూమిలో రేషన్‌కార్డులు పంపిణీ

కాట్రేనికోన, మనంన్యూస్ : ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండవరోజైన బుధవారం కందికుప్ప, దొంతికుర్రు పంచాయితీల్లో ఆయా పంచాయితీ సర్పంచ్‌లైన మేకల వనితామీరాసాహెబ్, పెయ్యల సత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి సభలు నిర్వహించారు. దొంతికుర్రులో జరిగిన సభలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇంటింటికి తెలుగుదేశంలో గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తూ ఇంకా ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నారు. క్రిస్మస్ కానుక మరియు సంక్రాంతి కానుకలను అందచేస్తున్నామన్నారు. కార్యక్రమం నందు జన్మభూమి ప్రత్యేకాధికారులు ప్రసూర్న, కోటేశ్వరరావు పాల్గొని ముఖ్యమంత్రి యొక్క సందేశాన్ని ప్రజలకు తెలియచేసారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఎల్ఈడి స్క్రీన్‌పై ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం



న్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

అమలుచేస్తున్న సంక్షేమ పథకాను ప్రజలకు అందించడమే తమ లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పించన్లు, రుణమాఫీ అమలుచేస్తున్నామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే, దరఖాస్తు చేసినట్లయితే వాటని పరిష్కరిస్తామన్నారు. యస్.సి. కాలనీకి రోడ్లు కావాలని పలువురు విన్నవించుకున్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులను, రుణమాఫీ పత్రాలను అందచేసారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వొ



జన్మభూమిలో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎన్.రమేష్, ఎంపిడివొ డి.రాంబాబు, ఎంపిపి ఆకాశం శ్రీనివాస్, సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, ఇవొపిఆర్‌డి కొండా వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, చెల్లి సురేష్, విత్తనాల నాగశ్రీనివాసరావు, ఎపిఎం బి.కళ్యాణి, ఎఫ్‌డివొ రాంబాబు, సూదా నాగభూషణం, బీర అంబేద్కర్, ఐ. అమ్మాజీ రాంబాబు, దండుప్రోలు సత్యం, విత్తనాల వెంకటరమణ, వెంట్రు సుధీర్, బొక్కా చిన్న, గుత్తుల సూరిబాబు, బండారు ఏసుబాబు, పాక లపాటి రవీన్, పృధ్వీరాజు, పంచాయితీ కార్య దర్శులు,వివిధశాఖలఅధికారులుప్రజలుపాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రత్తిపాడు, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు.బుధవారంమండలంలో ఏలరు ,చినశంకర్లపూడి గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు రొంగల యమున,గొల్లపల్లి అమలావతి అధ్యక్షతన ఎంపిడివో ఎస్‌వి చలం అధ్వర్యంలో జన్మభూమి మా ఊరు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధులకు,అధికారుల దృష్టికి తీసుకువచ్చేందు వీలుగా ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామంలో ప్రధానంగా పిచన్లు,రేషన్ కార్డులు,రెవిన్యూ పరంమైన సమస్యలపై గ్రామస



్తులు గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారుకలు రేషన్‌కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు,విద్యార్దులకు ఉపకారవే తనాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఐసిడిఎస్ ఆధ్వార్యంలో గర్బిణీలకు శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సభ ప్రాంగాణాంలో వైద్యశిభిరాన్ని,గ్రామ పంచాయితీ కార్యలయం వద్ద పశువైద్య శిభిరాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధారు కె నాగమ ల్లేశ్వరారవు, ఎపిపి బత్తుల లోవకుమారి నాగారు జ్జున,ఎంపిటిసిలు రొంగల సత్తిబాబు,మిరాయల నాగమణి,మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వ రావు,హౌసింగ్ ఎఇ సతీష్,వ్యవసాయ అధికారి ఎవి రాజేష్,ఇంజనీరింగ్ అధికారి వినయ్‌కుమార్,ఎపివో కొండలరావు,ఎంఇవో రాజ బాబు,ఎలక్రికల్ ఎఇ వెంకటేశ్వరరావు,టిడిపి నాయకలు పిల్లా పద్మరా జు,అడ్డాల త్రీమూర్తులు,ఉప సర్పంచ్ కొండి శ్రీను, హాస్టల్ వార్డెన్‌లు శైలజరాణి .ఎంఎన్ సత్యానా రాయణ,రాచపల్లి వైద్యులు పవన్‌కు మార్,పశు వైద్యులురంగనాధ్‌తదితరులు పాల్గొన్నారు.

నా భార్య ఆచూకి తెలపండి

ప్రత్తిపాడు, మనం న్యూస్ : 3వృద్దప్యంలో ఉన్న తల్లిదండ్రులు,కౌమార దశలో ఉన్న కుమార్తెతో ఉన్న తన కుటుంబం పట్ల విధి పగపట్టిందని అందుకే తన భార్య తన కుటుంబం నుండి





వెళ్లిపోయిందని ఓ భర్త ఆవేదన ఇది.వివరాల్లోకి వెళ్లితే ప్రత్తిపాడు మండలం వాకపల్లి గ్రామానికి చెందిన గుబ్బల వీరబాబు,గుబ్బల కృపావతిలు దంపతులు వీరబాబు తన అక్క కుమార్తె కృపావతిని పదహారేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు.వీరికి 13 ఏళ్ల కౌమార దశలో ఉన్న కుసుమ అనే సంతానం కలదు.వీరబాబుకు వృద్దప్యంలో తల్లిదండ్రులు కూడా ఉన్నారు.అయితే వారం రోజుల క్రింతం వీరబాబు భార్య కృపావతి ఇంట్లో ఎవరికీ చెప్పాపెట్టకుండా అదృశ్యమైంది.భర్త గుబ్బల వీరబాబు ప్రత్తిపాడు పోలీసులకు పిర్యాదు చెయ్యడంతో స్థానిక ఎస్సై ఎం అశోక్ కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే కృపావతి అదృశ్యం అవడంతో ఒక్కసారిగా ఆమె కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు.కృపావతి భర్త పరిస్థితి మరింత హృదయ విదారకంగా ఉంది.ఆమె అదృశ్యం అయిన క్షణం నుండి తిరగని ఊరు,తొక్కనిగడ లేదు.వృద్ధప్యంలో ఉన్న తన తల్లిదండ్రులు,13 ఏళ్ల వయస్సులో ఉన్న తన కుమార్తె కుసుమలు మోగాక్షేమాలు ,మంచిచెడ్డలు చూసేవారు లేక వీరబాబు అవస్తలు వర్ణనాతీతంగా మారాయి,తన భార్య ఆచూకీ తెలిస్తే చెప్పాలంటూ వీరబాబు తన భార్య పోటో పట్టుకొని ఊరు వాడా తిరుగుతూ గాలించడం కుటుంబ సభ్యులను సైతం కంటనీరు పెట్టిస్తుంది.తన తోబుట్టువు అక్క కూతుర్తి వివాహం ఆడిన వీరబాబు కృపావతి అదృశ్యం అవ్వడంతో జీర్ణించుకో లేకపోతున్నారు.కృపావతి ఆచూకి తెలిస్తే సమాచారం అందించాలని అందుకు తగిన పారితోషకం ఇస్తానని చిన్నాభిన్నమైన తన కుటుంబాన్ని ఆదుకోవడానికి తన భార్య ఆచూకి తెలపాలంటూ వీరబాబు తన భార్య పొటోతో ప్రతీ ఒక్కర్తి ధీనంగా అభ్యర్తించడం చూపరులను సైతం కలచివేస్తుంది.ఇదే క్రమంలో బుధవారం ప్రత్తిపాడులో వీరబాబు తన భార్య పొటోతో ఆచూకి కోసం గాలించడం స్థానిక విలేకర్ల దృష్టికి వచ్చింది.భార్య ఆచకి తెలిస్తే 98491 48681,94417 47152 నెంబర్లుకు సమాచారం అందించాలని వీరబాబు కోరారు

రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీ మృతి



ప్రత్తిపాడు , మనం న్యూస్ :రోడ్డు ప్రమాదం లో ఉపాది కూలి మృతి చెందిన సంఘటన మండ లంలోని రాచపల్లి అడ్డురోడ్డు వద్ద బుధవారం జరిగినది.స్థానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన బాతుకూరి సత్యనారా యణ (66) బుధవారం రాచపల్లి గ్రామంలో ఉపాది పనుల్లో పాల్గొని అడ్డురోడ్డు సెంటర్‌కు సైకిల్ పై వస్తున్న అతని రాజమహేంద్రవరం నుండి తుని వైపు వెళ్లుతున్న లారీ ఢీకొంది.ఈ ప్రమాదంలో సత్యనారాయణను స్తానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.అయితే సత్యనారయణ పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ అసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతిడికి ఇద్దరు కు మార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు.ప్రత్తిపాడు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేలలో జంతువులను హింసించడం చట్టరీత్యానేరం

తనికెళ్ళ సత్యరవికుమార్, వి.హెచ్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు



తనికెళ్ళ సత్యరవికుమార్, వి.హెచ్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పక్షి ప్రేమికులు.

జీలుగుమిల్లి, మనంన్యూస్ : కోడి పందాలలో మూగ జంతువులను హింసించడం నేరమని, అలా చేస్తే పక్షిప్రేమికులుగా తాము అడ్డుకుంటామని వి.హశ్రీచ్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు తనికెళ్ళ రవికుమార్ తెలిపారు .అనుమతులు లేకపోయినా సాంప్రదాయ క్రీడగా కత్తులు కట్టకుండా కోడిపందేలు నిర్వహిస్తామని కొంతమంది వాదిస్తున్నారని, ఏ రకంగా పందేలు వేసినా అవి రెండు కొట్టుకుని రక్తం కారుతుంటే చూసి ఆనందించే విధానం సరికాదని, ఏజన్సీలో గత కొంత కాలంగా సంక్రాంతి పండుగ వస్తుందంటే కోడిపందేలు మాత్రమే అన్నట్టుగా ఉంటుందని సంక్రాంతి అంటే కోడిపందాలు, పేకాట, మద్యం మొదలైన జూదాలు కాదని, సంక్రాంతి రోజున కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఉండి పిండివంటలు, కొత్తబట్టలు, ఆటలు, పాటలు,ముగ్గుల పొటీలు, భోగి మంటలు మొదలైనవి చేసుకోవాలని అలా కాకుండా యువత జూదం కోడిపందేలు, మద్యానికి బానిస కావడం వంటి వాటి వలన వారి జీవితాలు మరియు కుటుంబాలు నాశనం అవుతున్నాయని పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు ముందుగానే జోక్యం చేసుకోని ఏ విధమైన జంతుహింస జూదాలను అనుమతించకుండా కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

యస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం హేమంత్ డిమాండ్



కుక్కునూరు (మనం న్యూస్) :గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని యస్ఎఫ్ఐ(అఫ్ లాండ్) జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం హేమంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు కుక్కునూరు లోని ప్రజా సంఘాల కార్యాలయంలో యస్ఎఫ్ఐ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం సయ్యద్ యాసిన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆ సంఘం జిల్లా నాయకులు తెల్లం హేమంత్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఆశ్రమ హాస్టళ్లలో మరియు పాఠశాలలో విద్యార్థులకు వసతి అలాగేసరైనసౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, పౌష్టికాహారం, ఆటస్థలాలు వంటి ఇతర సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను పశ్చిమ గోదావరి జిల్లాలో కలిపినప్పటి నుంచి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చదువుకు దూరం అవుతున్నారని వారిని పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యస్ఎఫ్ఐ మండల నాయకులు దార చినరాజు, కోట సతీష్, మడకం కిరణ్, రాజేశ్వరి, వరలక్ష్మి, నాగమణి, పవన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన

మనం ఏలూరు సిటీ : మండలంలోని ఏవూరు గ్రామంలోని బిసి కాలనీలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత డ్రైనేజీ, మరో రూ. 30 లక్షలతో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన జరిపారు. భూపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుడ్డు నాగేశ్వరరావు, టిడిపి అధ్యక్షుడు జాస్తి బసవరావు, కూరపాటి రవిప్రకాష్, ఎంపిటిసి దొడ్డి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు హాజరయ్యారు.

పేదలకు భరోసా ఇచ్చే ప్రభుత్వం మాది..!

- జిల్లాలో కొత్తగా ఫించన్లు మంజూరు
- ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్





పాలకొల్లు, జనవరి3, మనం ప్రతినిధి: పేదప్రజల జీవన విదానాన్ని సరళతరంచేసి నేనున్నానంటూ భరోసా ఇవ్వగలిగిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటేనని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు భదవారం పాలకొల్లు మండలం గవరపేటలో నిర్వహించిన 5వవిడత జన్మభూమి మావూరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 46లక్షలమందికి పించన్లు అందజేస్తుందన్నారు రూ.7వేలకోట్ల రూపాయలను ప్రభుత్వం తన బడ్జెట్‌లో ఫించన్లకు కేటాయించిందన్నారు కొత్తగా జిల్లాలో మళ్ళీ 10వేల పించన్లు మంజూరు చేసామన్నారు రాష్ట్రప్రభుత్వం పేదప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు మహిళలు స్వయంశక్తితో ఎదిగే ప్రయత్నం చేయాలన్నారు వారు ఆర్దికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో స్త్రీలకోసం ప్రత్యేకంగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత టి.డి.పిదేనన్నారు ఇప్పటిదాకా ఎన్‌టిఆర్ గృహనిర్మాణపథకం ద్వారా 6లక్షలమందికి ఇళ్ళ నిర్మాణం జరిగిందన్నారు భవిష్యత్‌లో ప్రతిఒక్కరూ తెలుగుదేశం ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎంఎల్‌సి అంగర కోరారు కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన మెడికల్‌కేంప్‌ను ఆయన పర్యవేక్షించారు గర్భిణీస్త్రీలకు సీమంతాలను నిర్వహించారు జెడ్‌పిటిసి కోడి విజయలక్ష్మి సబ్‌కలెక్టర్ వరుణ్‌గాంధీ సర్పంచ్ వెంకటరమణ మండలపార్టీ అధ్యక్షులు కోడి విజయభాస్కర్ వేగి భానుమూర్తి మళ్ల వెంకట మురళి తహశీల్దార్ దాసిరాజు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహదం

ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, మనం న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్.వర్మ అన్నారు. పిఠాపురం పట్టణంలోని 1, 30వ వార్డుల్లో బుధవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతు న్నాయా, వారికి ఏయే సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించడా నికిగాను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని ఎల్ఎన్. పురం, కోలంక గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్.వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పిఠాపురం మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, వైస్ చైర్మన్ పిల్లి చిన్న, మున్సిపల్ కమిషన్ ఎన్.రామ్మోహన్ అర్బన్ సొసైటీ చైర్మన్ దేవరపల్లి రామారావు, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు పొన్నాడ గంగాభవాని, మాజీ మున్సిపల్ చైర్మన్ వర్ధినీడి సుజాత, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్డెం భాస్కరరావు, ఎంపీపీ ముంజవరపు విజయలత, జెడ్పీటీసీ బర్ల అప్పారావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల షాపులో సిసి కెమెరాలు



మనం ఏలూరు సిటీ : స్థానిక ఒకటవ పోలీస్ స్టేసన్‌నందు బంగారు ఆభరణాల యాజమానులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిఐ మాట్లాడుతూ నగరంలో ప్రతీ షాపులో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దీనివలన దొంగతనాలు, అరికట్టడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. దీనికి యాజమనులు స్పందిస్తూ నగరంలో ఇప్పటికే 60శాతం షాపులనందు సిసి కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. మిగిలిన 40 శాతం ఫిబ్రవరి నెలారికల్లా పూర్తిచేస్తామన్నారు. ఈ సందర్భంగా సి.ఐ. నాగమురళీ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రవిప్రకాష్ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని యాజమానులు సరైన రీతిలో స్పందించి వారి షాపులయందు సిసి కెమెరాలను ఏర్పాటుచేసి నేరాలు జరగకుండా కాపాడుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ఈ అవగాహన సదస్సులో బంగారు నగల షాపుల యాజమాన్యం తరుపున అధ్యక్షులు పైడేటి రామారావు, కార్యదర్శి కొనకళ్ల దామోదర్, జాయింట్ కార్యదర్శి నంగులూరి సత్యనారాయణ, కోశాధికారి కనిగిరి మల్లిఖార్జునరావు ఇతర సభ్యులు, పోలీసుల తరపున ఒకటవ పట్టణ ఎస్సై ఎన్.ఆర్. కిషోర్, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

మైసన్నగూడెంలో జన్మభూమి - మా ఊరు



జంగారెడ్డిగూడెం, మనం రూరల్ :స్త్రీలు విద్యావంతులైతేనే కుటుంబం అభివృద్ధి సాధ్యమని తద్వారా గ్రామం, రాష్ట్రం, దేశం జ్ఞానవంతమైన సమాజం ఏర్పడి దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించబడుతుందని జంగారెడ్డిగూడెం మండల విద్యాశాఖధికారి శ్రీదేవి అన్నారు.జన్మభూమిమావూరు కార్యక్రమంలో మైసన్నగూడెం రామాలయం వద్ద జరిగిన సమావేశంలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం జరిపారు.తొలుత సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం స్థానిక మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయిని కరుటూరి అరుణకుమారిని పంచాయితీ ఆధ్వర్యంలో సత్కరించారు.శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శమనీ, స్త్రీలందరూ చదువుకే ప్రాధాన్యం ఇవ్వాలనీ, అపుడే నిజమైన అబివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.అరుణకుమారి సేవలు పిల్లలకు ఎంతో ఉపయుక్తమని ఆమెను సత్కరించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుర్రుభవాని, ఎమ్‌పిటిసి మద్దు గిరిజారాణి, ఉపసర్పంచ్ పులపాకుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు పివి.నాగమౌళి పలువురు గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ప్రజానీకం పాల్గొన్నారు.

రాట్నాలమ్మ అమ్మవారి ఆలయ పుననిర్మాణానికి విరాళాలు

పెదవేగి మనం న్యూస్ : రాట్నాలకుంట గ్రామంలోని శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి ఆలయ పుననిర్మాణానికి కృష్ణాజిల్లా, పెరికీడు గ్రామానికి చెందిన శింగవరపు సత్యభాస్కర్‌గణేష్ 10116 రూపాయాలు విరాళంగా, కరీంనగర్‌కు చెందిన పులికంటి నీరజ, హరికృష్ణ దంపతులు ఆరువేల పదకొండు రూపాయలను విరాళంగా ఆలయ ఛైర్మన్ ఆర్‌వివి భాస్కరరావుకు అందజేశారు.

16 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

- రూ. 20 వేల నగదు స్వాధీనం

పిఠాపురం, మనం న్యూస్: పిఠాపురం పట్టణం, చిత్రాడ గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 16 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 20 వేల 670 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టణ శివారు లారీ అసోసియేషన్ యూనియన్ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను మంగళవారం రాత్రి పట్టణ ఎస్సై శోభన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 18 వేల 360 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే పిఠాపురం మండలం చిత్రాడ ఈబీసీ కాలనీలోని జెడ్పీ హైస్కూల్ సమీపంలోని పొలంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2 వేల 310 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు జిల్లా స్థాయి రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపిక

పిఠాపురం, మనం న్యూస్ : కాకినాడ జిల్లా క్రీడామైదానంలో రెజ్లింగ్ సబ్‌జూనియర్, జూనియర్ రెజ్లింగ్ స్త్రీ, పురుషుల విభాగంలో క్రీడాకారులను గురువారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే జూనియర్ విభాగంలో క్రీడాకారులు 1998-2000 మధ్య పుట్టినవారై ఉండాలని, అలాగే సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొనే వారు 2001-2003 మధ్య పుట్టిన వారై ఉండాలని ఆయన తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్, టెన్త్ మెమో లేదా పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు సెల్. 9989001162కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

తాబేలు ఆకారంలో కంద



తాబేలు ఆకారంలో కంద దుంప

ప్రత్తిపాడు మనం న్యూస్: అచ్చం తాబేలు ఆకారంలో కంద దుంప బుధవారం ప్రత్తిపాడులో దర్శన మిచ్చింది. గ్రామానికి చెందిన పోలిశెట్టి త్రీమూర్తులు స్థానిక మార్కెట్‌లో కంద దుంపలను కొనుగోలు చేశారు.ఆ దుంపల్లో ఒక్క దుంప తాబేలు ఆకారంతో కనిపించింది.దీనిని స్తానికులు ఆస్తకిగా తిలకించారు.గతంలో గణపతి రూపంలో పలు ఆకారాలు దర్శనమిచ్చిన సంఘటనలు మనకు తెలిసిందే.వాటికి బిన్నంగా తాబే లు ఆకారంలో కంద దర్శనం ఇవ్వడం చర్చనీయాంశం అయింది.

కృపామణికి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారం



కుక్కునూరు (మనం న్యూస్) : కుక్కునూరు గ్రామంలో గల కెజిబివి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ గా నిధులు నిర్వహిస్తున్న జె.కృపామణి కి మహిళా ఉపాధ్యాయునిగా పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సర్వశిక్ష అభియాన్ పాఠశాలలో విద్యాశాఖ వారు సావిత్రిభాయిపులే జన్మదినం సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయుని పురస్కారాన్ని రాష్ట్ర మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. అలాగే 10 వేల రూపాయల నగదు, గోల్డ్ మెడల్ మరియు ప్రశంశ పత్రం అందజేసినట్లు కుక్కునూరు కెజిబివి పాఠశాల ఉపాధ్యాయునులు తెలిపారు.

అభిమానుల మధ్య చింతమనేని పుట్టినరోజు వేడుకలు





పెదవేగి మనం న్యూస్ : స్థానిక దుగ్గిరాలలోని ప్రభుత్వ విప్ దెందులూ రు శాసనసభ్యులుచింత మనేని ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహమునందు ఘనంగా జరిగాయి. ఉదయం 5 గంటల నుండే అభిమానులు, కార్యకర్తలు, బంధు వులు, స్నేహితులు, అధికారలు, నగర ప్రముఖులు, చింతమ నేనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహమునందు సర్వమత ప్రార్ధనలు జరిగాయి. వేదపండితులు, ఆశీస్సులు అందజేశారు. పలు క్రైస్తవ మతస్థులు, పాస్టర్లు ప్రార్ధనలు చేసి దీవించారు. ముస్లీం మత పెద్దలు ప్రత్యేక దీవెనలు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చింతమనేనికి ఫోన్‌లో పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తనను దీవించిన వేదపండితులకు, క్రైస్తవ మత పెద్దలకు, ముస్లిం మత పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ఆశీస్సులు ఉన్నంత కాలం ప్రజలకు సేవ చేస్తానని ఇది భగవంతుడు ఇచ్చిన అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవకే అంకితం మౌతానన్నారు. ఎన్ని ఒడిదుడుకులు, అడ్డంకులు వచ్చినాసరే దీటుగా ఎదుర్కొనే మనోస్థైర్యాన్ని ప్రజలు, కార్యకర్తలు ఇచ్చారన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు తనకు అండగా ఉన్నంతకాలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రపథాన ఉంచుతానన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ తనను కలసిన వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏలూరు శాసన సభ్యులు బడేటి బుజ్జి, నగర కొఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్ఆర్ పెదబాబు, ఏలూరు ఎఎంసి ఛైర్మన్ పూజారి నిరంజన్, నగరంలోని ప్రముఖులు, కార్పోరేటర్లు, ఉన్నారు. అలాగే దెందులూరు నియోజకవర్గంనుండి ఏలూరు, పెదపాడు, దెందులూరు, జెడ్‌పిటిసి మట్టారాజేశ్వరి, ముముడి సక్కుకూమారి, కూరపాటి మార్తమ్మ, పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు, ఎంపిపిలు, దేవరపల్లి బక్కయ్య, మోరు శ్రావణి, పప్పల సుశీల, మోరు హైమవతి లతో పాటు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు గారపాటి రామసీత, దెందులూరు ఎఎంసి ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, నియోజకవర్గంలోనే అన్ని సహకార సొసైటీ అధ్యక్షులు తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మాగంటి రాంజీ, లతో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల నియామకం

కాకినాడ, మనం బ్యూరో : జిల్లాలోని గ్రామీణ ప్రజలకు వంట గ్యాస్ సరఫరా కొరకు ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల నియామకం కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రా విధానం ద్వారా చేపట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టరు డా.ఎ.మల్లికార్జున తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని విధాన గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని 15 ప్రాంతాలలో ఐ.ఒ.సి,హెచ్.పి.భారత్ (పెటోలియం ఏజెన్సీలలో ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక కంప్యూటరైజ్ ఆన్లైన్ డ్రా విధానం ద్వారా జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో వారి పేర్లు కంప్యూటరైజ్ ఆన్‌లైన్ సఫిలింగ్ ద్వారా ఎంపికాబడిన ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల నియామకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ ఏజెన్సీలకు చెందిన 72 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ప్రజలకు వంట గ్యాస్ సరఫరా చేపడుతున్నామని ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా 15 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల నియామకం చేపట్టడం ద్వారా మహిళలకు సరఫరా చేస్తున్న దీపం కనెక్షనులకు వంటగ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక ఆన్‌లైన్ విధానం ద్వారా చేపట్టే విధానాన్ని దరఖాస్తుదారులకు వివరించి, వారికి తెలియజేయడం జరిగిందని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎంపికాబడిన వారిని ఆయా ప్రాంతాలకు ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూ టర్లుగా నియమించడం జరిగిందన్నారు. మొత్తం కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రా విధానాన్ని వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని వీరి నియామకం ఐ.ఒ.సి. హెచ్.పి.సి.ఎల్.భారత్ పెట్రోలియం కార్పొరేషన్లు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారుల సమక్షంలో జాయింట్ కలెక్టర్ మల్లికార్జున కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎంపిక చేసారు. జిల్లాలో నూతనంగా మంజూరైన 15 ప్రాంతలైన పెనుకూరు, కోటనం దూరు, అడ్డతీగల, జడ్డంగి గోకవరం, ఉప్పల గుప్పం, గంగవరం, అంతర్వేది, రౌతులపూడి, చిం తూరు, కత్తిపూడి, రంగంపేట, పెదమల్లాపురం, నెల్లిపూడి, వరరావు చంద్రపురం ప్రాంతాలలో రిజిర్వే షన్ కేటగిరిలకు చెందిన అభ్యర్థులను కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లుగా నియమకం చేపట్టారు. ఈ కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రాలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజరు కె.కృష్ణారావు, ఐ.ఒ.సి. డి.జి.యం.ఎ.కె.నాయిక్, హెచ్.పి.సి.ఎల్., డి.జి. యం.ఎన్.శ్రీనివాసరావు, హెచ్.పి.సి.ఎల్ ఏరియా సేల్స్ మేనేజరు రవికుమార్ భారత్ ప్రెటోలియం కార్పోరేషన్ టెరిటరి మేనేజరు బి.రమేష్, సెల్స్ ఆఫీసర్ నితిన్ థాంసన్, హెచ్.పి.సి. డిప్యూటీ మేనేజరు శ్యామ్ సుందర్.ఐ. ఒ.సి.అసి స్టెంట్ మేనేజరు కిరణ్చంద్, ఎన్.ఐ.సి. అధికారి ఉస్మాన్, సివిల్ సప్లయిల్ఎంపికైన ఎల్.పి.జి.డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

హామీలను సమర్ధవంతంగా నెరవేరుస్తున్న ప్రభుత్వం

కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ

దేవరపల్లి, మనం న్యూస్ దేవరపల్లి మండలం దుద్దుకూరు, సంగాయగూడెం గ్రామాలలో బుధవారం గ్రామపంచాయతి కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు కె సౌధమణిల పాప అధ్యక్షతన జన్మభూమి మావూరి గ్రామ సభలు జరిగాయి. దుద్దుకూరులో జరిగిన జన్మబూమి కార్యక్రమంలో మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌లో ఉన్న సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అర్హులందరికి రేషకార్డులు, వృద్ధప్య పించన్లు అందించడం జరుగుతుందన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవల ద్వారా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అధికారులుకు సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల వద్దకు జన్మభూమి కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరి ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. క్వారి కార్మిక సంక్షేమ కోసం భద్రతా చర్యలు చేపడుతుందన్నారు. అసంఘటిత కార్మికుల కోసం చంద్రభీమా అమలుచేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పేదల కవరం చంద్రన్న భీమా పథకం అని ఆయన అన్నారు. గోపాలపురం నియోజకవర్గం నుండిలో సహాయ నిధి క్రింద 5 కోట్ల అందించడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమ సమస్యలను అదికారులు దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించకోవచ్చన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగ రేషన్‌కార్డులు చంద్రన్న కానుకలు అందచేసారు. అనంతరం మంత్రి పితాని సత్యానారాయణ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి ఎస్‌జెవి రామ్‌మోహన్‌రావు జడ్‌పిటిసి కె సుధారాణి, ఎంపిపి ఎస్‌వి నర్సింహరావు, ఎంపిటిసి పి విజయ తహసిల్దార్ వై రవికుమార్, ఎంపిడిఓ కె కోటేశ్వర్రావు మండల టిడిడి అద్యక్షుడు కొయ్యలమూడి చినబాబు కార్యదర్శి కె రవికుమార్ గ్రామ టిడిపి అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల నిర్వహణలో జిల్లాకు మొదటి స్థానం

వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్

ఏలూరు మనం న్యూస్ బ్యూరో : జన్మభూమి గ్రామసభల నిర్వాహణలో గ్రామసభలకు హాజరయ్యే ప్రజల శాతం అధికంగా ఉండడంతో రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాకు మొదటిస్థానం లభించింది. మండలాలలో దెందులూరు మండలం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ బుధవారం రాత్రి జిల్లాలోని మండల అధికారులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభల నిర్వాహణలో వచ్చిన ఈ ప్రతిష్టను కొనసాగించడానికి మండల గ్రామసభ బృందాలు గ్రామసభలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఏకార్యక్రమాన్ని అయినా విజయవంతం చేయడంలో పశ్చిమ రాష్ట్రానికే ఆదర్శంగా నిలపడంలో ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని అదేవిధంగా మిగిలిన 8 రోజులు కూడా మరింత కష్టపడి పనిచేయాలని డా. భాస్కర్ అధికారులున కోరారు. గత రెండురోజులుగా జన్మభూమి గ్రామసభలకు వస్తున్న జనం, నిర్వహిస్తున్న గ్రామసభతీరు, తదితర అంశాలపరిగణనలోనికి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రేటింగ్ నిర్వహించిందని ఈ రేటింగ్‌లో పశ్చిమ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా హైయెస్ట్ రేటింగ్ సాధించిందని అయితే గ్రామసభల సమగ్ర సమాచారాన్ని ఈరోజురాత్రికల్లా ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని ఇకపై ఏరోజుకారోజు గ్రామసభల సమాచారాన్ని పొందుపరచాలని కొద్దిపాటి సాంకేతిక లోపాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి కొద్దిగంటల్లోనే అన్నీ మండలాలలో, గ్రామాలలో పూర్తిస్థాయి డేటా అప్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కొన్ని ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలలో కళ్ల పరీక్షలకు సరైన సేవలు అందడం లేదని తెలిసిందని ఈ విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టరు చెప్పారు. ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం ప్రతీ గ్రామంలోనూ 5కె రన్ నిర్వహించాలని ఎక్కడాకూడా ఎటువంటి సమస్యలు తలెత్తినా తక్షణమే మండల, జిల్లా ఇన్‌ఛార్జ్‌లకు సమాచారం అందించి పరిష్కరించుకోవాలే తప్ప ఎక్కడాకూడా గ్రామసభల్లో ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలని కలెక్టరు గ్రామసభ అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇంతవరకూ 216 గ్రామాల్లో, 9 మున్సిపాల్టీల్లో 69 వార్డులలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు సజావుగా జరిగాయని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ చెప్పారు. జిల్లాలో 2వ తేదీన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో 110 గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో 34 గ్రామసభలు జరగగా, 3వ తేదీన 106 గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో 35 వార్డుల్లో గ్రామసభలు జరిగాయన్నారు. 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ప్రజల స్పందన బాగుందన్నారు. రానున్న 11వ తేదీ వరకూ జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధితాధికారులను కలెక్టరు ఆదేశించారు. ఎక్కడాకూడా నిర్వాహణాలోపం లేకుండా అన్నీ చర్యలూ చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో జేసి పుటిపాటి కోటేశ్వరరావు, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసులు, సిపివో బాలకృష్ణ, డిపివో ముళ్లపూడి వెంకటరమణ, డ్వామా పిడి గణేష్, డిసివో యం. సూర్యభగవాన్, గృహనిర్మాణశాఖ పిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడి గౌసియాబేగం, తదితరులు పాల్గొన్నారు.

2వ రోజు జన్మభూమి కార్యక్రమం రసాభాస

జీలుగుమిల్లి, మనంన్యూస్ :ఈనెల 2వ తేది నుండి ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం 2వ రోజు బుధవారం మండలంలోని పి.రాజవరం, రాచన్నగూడెం పంచాయితీలలో జరిగింది.రాచన్నగూడెం గ్రామంలో తహశీలాద్ర్ ఎమ్.రాజశేఖర్‌రావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించి, వినతులు స్వీకరించారు.కాగా పి.రాజవరం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా జరిగింది.దీనికి ఎమ్‌పిడివో విప్పర్తి అన్నాపాలీన,ప్రత్యేకఅధికారి కె.సాజనాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని దళిత మహిళలు నాయకులు సుమారు 150మంది తమకు ఇల్లు లేవని కనీసం ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్‌లు కూడా ఇవ్వడం లేదని అధికారులను నిలదీశారు.ఈ సందర్భంగా దళితులు మరియు స్థానిక టిడిపి నాయకులకు మధ్య వాగ్వివాదం నెలకొనడంతో కొంతసేపు ఉద్రిక్తత ఏర్పడింది.దళిత నాయకులు బోంతు రవితేజ, వెట్టి సుబ్రహ్మణ్యంలు ప్రత్యేక అధికారిని నిలదీస్తూ గత 4 జన్మభూమి కార్యక్రమాలో ఇల్లు, ఇంటి స్థలాల కొరకూ ధరఖాస్తులు పెడుతూనే ప్రభుత్వం కోనేరు రంగారావు సిఫా ర్సులను బైచిగా చూపిస్తూ గిరిజనేతరులకు ఎంజా య్‌మెంట్‌లు మరియుఇళ్ళస్థలాలనుఇవ్వడం కుదరదని చెబుతున్నారని ఎలక్షన్ టైమ్ తమ ఇంటివద్దకు వచ్చి ఇల్లు ఇస్తామని హామి ఇచ్చిన నాయకులు ఇప్పుడు మాటమార్చి గత కాంగ్రెస్ ప్రభుత్వంపైఆగ్రహం వ్యక్తం చేశారు.

నకిలీ సీడ్‌తో నష్టపోతున్న ఆక్వా రైతులు

కాట్రేనికోన, మనం న్యూస్ : నకిలీ సీడ్ దెబ్బకు ఆక్వారైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రొయ్యల పెంపకానికి ప్రధానంగా సీడ్ ఎంపిక కీలకం. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ హేచరీలు వలన నాణ్యతలేని సీడ్ సరఫరా చేస్తుండడంతో రోజుల తరబడి వేచిచూస్తున్న రైతులకు చివరకు మొండిచెయ్యే మిగులుతుంది. సీడ్‌లో నాణ్యత ఉంటే కేవలం 120 రోజుల్లోనే ఆక్వా పంట చేతికి వస్తుంది. నాసిరకం సీడ్ వలన సుమారు వంద రోజులు గడచినా రొయ్య పిల్లల్లో ఎదుగుదల లోపించడం వలన 70 కౌంట్ మించి రావడంలేదు. అలాగే సరుకు అంతా ఒకే రకంగా ఉండడంలేదు. కొంత 70 కౌంట్, కొంత 150 కౌంట్, కొంత 300 కౌంట్ ఉంటుంది. ఈ వ్యత్యాసం వలన పెట్టుబడి పెట్టిన సరుకుకు సరియైన ధర రావడంలేదు. పేరొందిన సిపి సంస్థ నుండి సీడ్ తెచ్చి వేసిన కాట్రేనికోన రైతు దొమ్మేటి వెంకటేశ్వరరావుకు రెండుసార్లు చేదు అనుభవమే మిగిలింది. 2016 సంవత్సరంలో ఏప్రిల్‌లో 2.5 ఎకరాలకు విశాఖపట్నంకు చెందిన సిపి హేచరి నుండి రెండు లక్షల రొయ్యల పిల్లలను తెచ్చి 95రోజుల పాటు మేత పెట్టినప్పటికి ఎదుగదల లేక



ఎదుగుదల సక్రమంగా లేకపోవడంతో వివిధ సైజుల్లో ఉన్న రొయ్యలు

60 కౌంట్ వరకు వచ్చి ఆగిపోయింది. దాంతో చేసేదేమి లేక పట్టుబడి కానిచ్చి సంస్థకు ఫిర్యాదు చేయగా మళ్లీ సీడ్ పంపిస్తామంటూ డెవలప్ చేసిన పంటకు సీడ్‌ను అందచేసింది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జనవరి 2వ తేది వరకు 98 రోజులపాటు మేతపెట్టి, ఇతర యాజమాన్య పద్ధతులు పాటించినప్పటికి ఎదుగుదల అంతంతమాత్రంగానే ఉండడంతో సరుకును మంగళవారం పట్టివేసినట్లు రైతు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నకిలీ సీడ్ వలన ఇప్పటికే రెండుసార్లు పంటను నష్టపోయామని ఆవేదన వ్యక్తంచేసారు. తనకు జరిగిన నష్టానికి తగిన నష్టపరిహారం



ఎదుగుదల సక్రమంగాలేని రొయ్యలను చూపిస్తున్న రైతు

ఇచ్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నాడు. రెండు పంటల నిమిత్తం సుమారు రూ.6లక్షలు వరకు పెట్టుబడి అయ్యిందని, ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని కంపెనీ ప్రతినిధులను రైతు కోరుతున్నాడు. ఇలా వెలుగులోకి వచ్చినవి కొన్ని అయితే వెలుగులోకి రాకుండా నష్టపోతున్న రైతులు చాలా మంది ఉంటున్నారని చెప్పవచ్చు. కావున ఇకనైనా సంబధిత అధికారులు ఇటువంటి విషయాలపై స్పందించి నకిలీ సీడ్‌ను అరికట్టాలని పలువురు ఆక్వారైతులు కోరుతున్నారు.

సమాజంలో స్వచ్ఛంద సేవాసంస్థల పాత్ర క్రీలకం

- డిప్యూటీ సీఎం చినరాజప్ప



గండేపల్లి, జనవరి 3, మనం న్యూస్: సమాజంలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ సీఎం చినరాజప్ప అన్నారు. 1960 నుండి సమాజ సేవలో ఉన్న శ్రీ శారద రామకృష్ణ సమితిని, సభ్యులను అంద రూ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల క్యాషియర్,శ్రీశారద రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు తోటకూర గంగాధర్ సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో సేవాసమితి వారి 2018 సంవత్సరం క్యాలెండర్‌ను చినరాజప్ప ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు తోటకూర సాయి రామ కృష్ణ, అధ్యక్షులు టి.గంగాధర్, కార్యదర్శి విజమూరి విశ్వనాథం, సభ్యులు టి.వి.వి.సత్యనారాయణ, పెంటకోట గంగాధరరావు, ఎన్.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఎమ్మెల్యేలు రాజీనామ చేయాలి

- జన్మభూమిని అడ్డుకున్న గిరిజన సంఘాల నాయకులు
- ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే శ్రీనివాస్

బుట్టాయగూడెం, మనంన్యూస్: రాష్ట్రంలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు తమ పదవికి రాజీనామ చేసి గిరిజనులకు మద్దతుగా నిలవాలని పలువురుగిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. మండలంలోని రెడ్డిగణపవరంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు అడ్డుకున్నారు. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటు నినాదాలు చేస్తు జన్మభూమి సభలోకి వచ్చి అడ్డుకున్నారు. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఎమ్మెల్యేలు



రాజీనామ చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళితే గిరిజనులకు న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌కి, మండల ప్రత్యేక అధికారి రామ్మోహనరావుకి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ బోయ, వాల్మీకిలు ఎస్టీ జాబితాలోకి రారని వీరు బీసీ కులానికి చెందుతారని చెప్పారు. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకువెళ్ళానని ఎమ్మెల్యే శ్రీనివాస్




స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు అంతా మరోసారి ముఖ్యమంత్రితో మాట్లాడతామని అవసరమైతే ముఖ్యనాయకులను కూడ తమతో పాటు తీసుకువెళ్ళతానని ఆయన తెలియజేసారు. ముందుగా జైనవారిగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసారు.

పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ ఎస్టీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రెడ్డిగణపవరంలో జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సిబ్బందిని నియమించామని తెలిపారు. సబ్ సెంటర్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందేనని చెప్పారు. ఎంతో కాలం గిరిజనేతరులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్‌లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వచ్చే నెలలో ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక ఇళ్ళ స్థలాలు లేని పేదలకు ఇళ్ళ స్థలాలు కొనుగోలు చేసి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ వాడుకోవచ్చని దీనికి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 75యూనిట్లు దాటితే బిల్లు కట్టుకోవాలని ఈ విషయం చాల మందికి తెలియదని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ పథకంపై ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అంతర్వేదిగూడెంలో జరిగిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమలో టీడీపీ మండల అధ్యక్షులు మోగపర్తి సోంబాబు, వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరరావు, చందు, ఏపీఎం ఆడమిల్లి రామరావు, పుసులూరి అచ్చుతరావు, సీడీపీవో విజయఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

కామవరపుకోట, మనంన్యూస్ : ప్రతి ఒక్కరికి చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎక్సైజ్‌శాఖా మంత్రి జవహర్ అన్నారు. కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో 2వ రోజు నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో



మంత్రి జవహర్ మాజీ మంత్రి, చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాత పాల్గొన్నారు. కార్యక్ర మానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, అర్జీదారులు పాల్గొన్నారు. ఈ సంర్బంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాల అభివృద్ధిలో దూసుకుపోతుందని, కొంతమంది అవగాహన లేని నాయకుల మాయమాటలు నమ్మోద్దని, బాబు వస్తే జాబు వస్తుందన్న మాటను నిలబెట్టుకున్నామని, ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, రహదారులను అభివృద్ధి చేశామని, అర్హులైన వారందరిఈకీ ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు జగన్ వెనుక జనం అన్నారు కాని, జగన్ వెనుక కేసులు ఉన్నాయని అన్నారు.చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే పీతల సుజాత కస్టపడి పనిచేస్తున్నారని అందుకే అమెకు ప్రజాభిమానం పెరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే పీతల సుజాత మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకుని చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేశారని, పెళ్ళిళ్లు చేసుకునే వారికి చంద్రన్న పెళ్లి కానుకగా బిసిలకు రూ.35,000లు, ఎస్సీలకు రూ.45,000లు, ఎస్టీలకు రూ.50,000లు అమలు చేస్తున్నారని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు సబ్సిడిపై ట్రాక్టర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు గైర్హాజరు కాగా ఎమ్ఆర్వో నర్సింహరాజు, ఎమ్పిడివో జి.మనోజ్, స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, ఎమ్పిపి మద్దిపాటి సుబ్బలక్ష్మి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చినబాబు పాల్గొన్నారు.